ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

# vaartha sandhya వార్త సంధ్య

తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 123 సోమవారం 20 - 04 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 123 Monday 20 - 04 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

# గవర్నర్‌తో సీఎం రేవంత్ భేటీ

- గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కలిసిన సీఎం రేవంత్‌రెడ్డి
- ఇద్దరు గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లు ఆమోదించాలని కోరిన సీఎం
- ఏ సభలో సభ్యుడు కానప్పటికీ మంత్రిగా కొనసాగుతున్న అజారుద్దీన్
- తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును పట్టి పిడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అంతం చేయడమే లక్ష్యంగా లోక్‌భవన్‌లో కీలక నిర్ణయాలు
- భేటీలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు



**వార్త సంధ్య, హైదరాబాద్, ఏప్రిల్ 19 :** పెండింగ్‌లో ఉన్న ఇద్దరు గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లు ఆమోదించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లాను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ప్రొఫెసర్.కోదండరామ్, అజారుద్దీన్ పేర్లు ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. ఏ సభలో సభ్యుడు కానప్పటికీ మంత్రిగా అజారుద్దీన్ కొనసాగుతున్నారు. ఆయన మంత్రి పదవి చేపట్టి ఈ నెలాఖరుకు - మిగతా 2 లో

# వరంగల్ విమానాశ్రయానికి త్వరలో శంకుస్థాపన




- తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెం విమానాశ్రయాల నిర్మాణంపై సమీక్ష
- వరంగల్ విమానాశ్రయం కోసం 953 ఎకరాల భూమిని కేంద్రానికి అప్పగించినట్లు వెల్లడి
- ఆదిలాబాద్ విమానాశ్రయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచన




## హైదరాబాదులో ఈదురుగాలులు, వడగళ్ల వాన బీభత్సం

- హైదరాబాద్‌లో పలుచోట్ల ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన
- గాలివాన ధాటికి నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు
- హైదరాబాద్ నగరానికి రాత్రి 7 గంటల వరకు వర్ష సూచన
- మేడ్చల్, రంగారెడ్డి సహా పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ




## ఒప్పందానికి ఒప్పుకోకపోతే విధ్వంసమే

- ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక!
- ఇరాన్‌లోని ప్రతి విద్యుత్ కేంద్రం, వంతెనను కూల్చేస్తామన్న అమెరికా
- సోమవారం ఇస్లామాబాద్‌లో ఇరు దేశాల మధ్య మరో విడత చర్చలు
- హర్మూజ్ జలసంధిలో కాల్పుల విరమణను ఇరాన్ ఉల్లంఘించిందని ఆరోపణ
- విఫలమైన గత చర్చల తర్వాత పశ్చిమాసియాలో పెరిగిన ఉద్రిక్తతలు

# మహిళా బిల్లుపై కేంద్రం తదుపరి అడుగులు !

- అన్ని పార్టీలతో మరోసారి చర్చలు జరిపి ఏకాభిప్రాయం సాధించాలని యోచన
- జనాభా లెక్కలు, నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే రిజర్వేషన్ల అమలు
- బిల్లును మళ్లీ ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతున్న ప్రభుత్వం



**వార్త సంధ్య, ఢిల్లీ, ఏప్రిల్ 19 :** దేశ రాజకీయాల్లో అత్యంత కీలకంగా మారిన మహిళా రిజర్వేషన్ బిల్లు (నారీ శక్తి వందన్ అధినియం) అమలు ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేసింది. నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) తర్వాతే రిజర్వేషన్లు అమలవుతాయని చెప్పడంపై విపక్షాల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్న నేపథ్యంలో, ఈ అడ్డంకులను అధిగమించేందుకు కేంద్రం కొత్త వ్యూహంతో ముందుకు సాగుతోంది.ఈ బిల్లు అమలుకు సంబంధించి ఏకాభిప్రాయం సాధించేందుకు, త్వరలోనే అన్ని రాజకీయ పార్టీలతో మరోసారి విస్తృత స్థాయి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల నుంచి వ్యక్తమవుతున్న ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని, అందరినీ కలుపుకొని పోవాలని యోచిస్తోంది. డీలిమిటేషన్ ప్రక్రియపై నెలకొన్న గందరగోళాన్ని నివారించేందుకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసే అవకాశాన్ని కూడా పరిశీలిస్తోంది.అయితే, జనాభా లెక్కల సేకరణ పూర్తయితేనే డీలిమిటేషన్ చేపట్టడం సాధ్యమవుతుంది. అందుకే, ముందుగా సెన్సస్ ప్రక్రియను పూర్తి చేసి, ఆ తర్వాతే రిజర్వేషన్ల అమలు దిశగా అడుగులు వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. 2029 సార్వత్రిక ఎన్నికల నాటికి రిజర్వేషన్లను అమలు చేయడం ద్వారా మహిళా ఓటర్ల మద్దతును కూడగట్టుకోవడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది.మరోవైపు, డీలిమిటేషన్ ప్రక్రియతో సంబంధం లేకుండా మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు - మిగతా 2 లో

# చెన్నై సూపర్ 6...




- 20 పాయింట్ల ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేసిన స్టాలిన్
- 19చెన్నై జిల్లాకు 'సూపర్ 6' పేరుతో ప్రత్యేక మేనిఫెస్టో
- ఆరు కీలక రంగాల్లో 20 ప్రధాన ప్రకటనలు
- 1000 కొత్త మినీ బస్సులు, ఏఐ ఆధారిత ట్రాఫిక్ వ్యవస్థ
- మౌలిక వసతుల ప్రాజెక్టులకు కచ్చితమైన గడువులు
- రూ.10,000 కోట్లతో గ్లోబల్ సెంటర్, 20,000 ఉద్యోగాల కల్పన

# క్రమంగా కోలుకుంటున్నాను




- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- మీ అందరి ఆదరణకు కృతజ్ఞతలు
- హైదరాబాద్‌లో సర్జరీ చేయించుకున్న పవన్ కల్యాణ్
- తన ఆరోగ్యం నిలకడగా ఉందని, క్రమంగా కోలుకుంటున్నానని వెల్లడి
- సందేశాలు పంపిన రాజకీయ, సినీ ప్రముఖులకు పేరుపేరునా కృతజ్ఞతలు
- అన్నయ్య చిరంజీవి, నాగబాబు పోస్టులకు భావోద్వేగంగా స్పందించిన పవన్
- మాజీ సీఎం జగన్ విషెస్‌కు సైతం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన జనసేనాని




## పవన్ కల్యాణ్ గారూ... మీరు త్వరగా కోలుకోవాలి

- మాజీ ముఖ్యమంత్రి జగన్
- శస్త్రచికిత్స చేయించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- ఆయన త్వరగా కోలుకోవాలంటూ ఆకాంక్షించిన జగన్
- సోషల్ మీడియా వేదికగా స్పందించిన మాజీ సీఎం

# పారదర్శకంగా ఉన్నాం.. ప్రజలకు వాస్తవాలు చేరవేయండి

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- పార్టీ ముఖ్య నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపు
- ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమం, అభివృద్ధిలో రాజీపడటం లేదు
- శిక్షణా తరగతులతో లీడర్-కేడర్ మధ్య భావోద్వేగ బంధం
- ఈ నెల 29న టీడీపీ నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకరణ
- ప్రజలే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలన్న సీఎం



**వార్త సంధ్య, అమరావతి, ఏప్రిల్ 19 :** రాష్ట్ర ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో పనిచేస్తోందని, ఈ వాస్తవాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, ప్రత్యర్థులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమం, అభివృద్ధి, ప్రభుత్వ సేవల విషయంలో తాము అనుసరిస్తున్న పారదర్శక విధానాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నేతలపై ఉందని స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న పార్టీ ముఖ్య నేతలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, తాజా రాజకీయ పరిణామాలపై సమీక్షించారు.రాష్ట్రం ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ, వాటిని ఒక్కొక్కటిగా అధిగమిస్తూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ముందుకెళుతున్నామని చంద్రబాబు వివరించారు. ఈ కష్టాన్ని, ప్రభుత్వం పడుతున్న శ్రమను ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. ప్రభుత్వంపైనా, కూటమి పార్టీలపైనా కొందరు పనిగట్టుకుని అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, వివిధ మార్గాల ద్వారా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే ప్రయత్నం చేస్తున్నారని, ఈ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని స్పష్టం చేశారు."ప్రజలకు వాస్తవాలు తెలిస్తే వారే విశ్లేషించుకుంటారు. పరిపాలనలో ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని వారికి వివరిస్తే, ప్రత్యర్థుల కుట్రలను తిప్పికొట్టేలా ప్రజలే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారతారు" అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. గత ఎన్నికల్లో నాటి ప్రభుత్వం ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడినా, ప్రజలు వాస్తవాలను గ్రహించి కూటమికి - మిగతా 2 లో

# సంపాదకీయం

## చారిత్రక తప్పిదం



ఎప్పటిలాగే మహిళలు ఓడిపోయారు. వారికి లోక్‌సభలో, శాసనసభల్లో 33 శాతం కోటా కల్పించాలన్న ప్రయత్నం మరోసారి వీగిపోయింది. ఈసారి నియోజకవర్గాల పునర్విభజనకూ, మహిళల కోటాకూ ముడిపెట్టడం అందుకు ప్రధాన కారణమైంది. ఈ వ్యవహారం అంత తేలిగ్గా గట్టెక్కేది కాదని అందరూ భావిస్తూనే వచ్చారు. లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న 543 స్థానాలను 850కి పెంచటం, శాసనసభల్లోనూ గణనీయంగా సీట్లు పెంచటమే లక్ష్యంగా 131వ రాజ్యాంగ సవరణ బిల్లు రూపొందించారు. అయితే ఈ పునర్విభజన అనంతరం మహిళలకు కోటా లభిస్తుందన్న మెలిక పెట్టడంవల్లే తాము వ్యతిరేకించక తప్పలేదని విపక్షాలు చెబుతున్నాయి. ఇప్పుడున్న 543 స్థానాల్లోనే 33 శాతం కోటా కల్పించటంలో కేంద్రానికి అభ్యంతరమేమిటన్నది వాటి ప్రశ్న. ఏమైతేనేం శుక్రవారంనాటి రాజ్యాంగ సవరణ బిల్లుకు మూడింట రెండు వంతుల మెజారిటీ లభించాల్సి ఉండగా... బిల్లుకు మద్దతుగా 298 మంది, వ్యతిరేకంగా 230 మంది ఓటువేశారు. దీంతో ముడిపడివున్న మరో రెండు బిల్లుల్ని కేంద్రం ఉపసంహరించుకుంది. నూతన పార్లమెంటు భవనం ప్రారంభమయ్యాక 2023 సెప్టెంబర్‌లో మహిళా కోటా బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు సభ దాదాపు ఏకగ్రీవంగా ఆమోదించింది. అంతగా ఏకాభిప్రాయం సాధించాక కూడా ఆ మరుసటి సంవత్సరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అది అమలు కాలేదు!జనాభా లెక్కల సేకరణ ముగిసి, దాని ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ముగించాకే కోటా అమలు వీలవుతుందని అప్పట్లో కేంద్రం తెలిపింది. జనాభా లెక్కల వ్యవహారం తేలేసరికి 2029 కూడా దాటొచ్చన్న సంశయాలున్న నేపథ్యంలో 2011 జనాభా లెక్కల ఆధారంగానే పునర్విభజనను తేల్చాలనీ, దానికి అనుగుణంగా మహిళల కోటాకు కూడా వీలు కల్పించాలనీ పునరాలోచన చేసి తాజా బిల్లుల్ని రూపొందించింది.అదేమిటో... మహిళల కోటాకు ఏదోక రూపంలో ఎప్పుడూ అవాంతరాలు వస్తూనే ఉన్నాయి. తొలిసారి 1996లో అప్పటి ప్రధాని దేవేగౌడ నాయకత్వంలోని ప్రభుత్వం, అటుతర్వాత ఐకె గుజ్రాల్ ప్రభుత్వం ప్రయత్నాలు చేశాయి. వాజ్‌పేయి హయాంలోని ఎన్డీయే ప్రభుత్వమైతే వరసగా 1998 మొదలుకొని 2003 వరకూ నాలుగుసార్లు కోటా బిల్లుకు ప్రయత్నం చేసింది. ఇక యూపీయే ప్రభుత్వం 2008, 2010ల్లో ప్రయత్నించింది. కానీ ప్రతిసారీ బిల్లు ప్రతుల్ని చించేయటం, కూటమి నుంచి తప్పుకుంటామని బెదిరించటం వగైరాలతో అన్ని రకాల ప్రయత్నాలూ వీగిపోయాయి.అయితే అప్పు డొచ్చిన డిమాండ్లు న్యాయమైనవి. ఎస్పీ, బీఎస్పీ వంటివి 'కోటాలో కోటా' ఇచ్చితీరా లని అడ్డుకున్నాయి. స్వాతంత్ర్యంవచ్చి ఇన్ని దశాబ్దాలవుతున్నా ఓబీసీలకు చట్టసభల్లో కోటా లేదని, మహిళల విషయంలోనైనా ఆ సంగతి తేల్చి తీరాలని ఆ పక్షాలు కోరాయి. ఈసారి పునర్విభజన ప్రక్రియ మహిళల కోటా విషయంలో సైంధవ పాత్ర పోషించింది. గతంతో పోలిస్తే మన దేశంలో మహిళలు చదువుల్లోనూ, ఉద్యోగాల్లోనూ ఎంతో రాణిస్తున్నారు. దాదాపు అన్ని రంగాల్లోనూ వారి పాత్ర గణనీయంగా పెరిగింది. కానీ మన చట్టసభల్లో ఇదెక్కడా ప్రతిబింబించకపోవటం సిగ్గనిపించదా? జనాభాలో సగం ఉన్నా కనీసం మూడోవంతు ఇవ్వటానికి కూడా సంసిద్ధత చూపకపోవటం మన ప్రజా స్వామ్యం తీరుతెన్నుల్ని ప్రశ్నార్థకం చేస్తోంది. మనతో పోలిస్తే ఎంతో వెనకబడిన దేశాలు సైతం ఈ విషయంలో విశాల దృక్పథంతో వ్యవహరిస్తున్నాయి. ఇరుపక్షాలూ దీన్నెక్కడా పరిగణనలోకి తీసుకుంటున్న దాఖలా కనబడదు.ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం 2019లో అధికారంలోకొచ్చాక అన్నిచోట్లా మహిళల ప్రాధాన్యాన్ని పెంచింది. అమ్మ ఒడి మొదలుకొని ఇళ్లస్థలాలపంపిణీ వరకూ... సచివాలయ ఉద్యోగాలు మొదలుకొని పంచాయతీరాజ్ సంస్థలవరకూ అన్నిచోట్లా మహిళలకు 50 శాతం కోటా ఉండేలా చూసింది. ఆఖరికి నామినేషన్ల పనుల్లోనూ, నామినేటెడ్ పదవుల్లోనూ దాన్నే పాటించింది. కొన్ని సందర్భాల్లో ఆ శాతంకన్నా అధికంగానే ఇచ్చింది. చిత్తశుద్ధివుంటే చట్టం వచ్చేలోగానే చేయగలిగినంతా చేయొచ్చని నిరూపించింది. ఏదేమైనా శుక్రవారంనాటి పరిణామాలు విచారకరమైనవి. అటు మహిళల కోటాకూ, ఇటు దక్షిణాది రాష్ట్రాలకూ తమ పోకడలవల్ల ఒరిగిందేమీ లేదని విపక్షాలు గుర్తించటం మంచిది.

## పారదర్శకంగా ఉన్నాం ప్రజలకు వాస్తవాలు చేరవేయండి

**మొదటిపేజీ తరువాయి -** అద్భుతమైన విజయాన్ని అందించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. వాస్తవాలను ప్రజలకు తెలియజేయడమే మన ప్రధాన బాధ్యత అని ఆయన అన్నారు.పార్టీలో నేతలకు, కార్యకర్తలకు మధ్య భావోద్వేగ బంధాన్ని బలోపేతం చేసేందుకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు, 'కాఫీ కబుర్లు' వంటి కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తున్నాయని చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తరగతుల ద్వారా పార్టీ సిద్ధాంతాలను వివరించడంతో పాటు, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఫీడ్‌బ్యాక్ తీసుకునే అవకాశం కలుగుతోందని తెలిపారు. పార్టీ కార్యకర్తల కుటుంబాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, వారి విద్య, వైద్యం, ఉపాధి కోసం 'ఎథిక్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్' అనే వ్యవస్థను సమగ్రంగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు.ఈ నెల 29వ తేదీన పార్టీ నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించనుందని, దీనికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయని నేతలు ముఖ్యమంత్రికి తెలియజేశారు. అలాగే, త్వరలో జరగనున్న మహానాడు నిర్వహణ కమిటీల ఏర్పాటుపైనా కసరత్తు చేస్తున్నట్టు సీఎంకు వివరించారు.

## పవన్ కల్యాణ్ గారూ... మీరు త్వరగా కోలుకోవాలి

**మొదటిపేజీ తరువాయి -** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ శనివారం సాయంత్రం శస్త్రచికిత్స చేయించుకున్న నేపథ్యంలో, వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ స్పందించారు. పవన్ త్వరగా, సంపూర్ణంగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు.కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పవన్ కల్యాణ్ కు నిన్న హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ సర్జరీ విజయవంతం అయిందని, ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారని తెలిసింది. ఈ క్రమంలో పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు, అభిమానులు ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగిరావాలని సోషల్ మీడియా వేదికగా ఆకాంక్షలు తెలుపుతున్నారు.ఈ నేపథ్యంలోనే జగన్ కూడా స్పందించారు. "పవన్ కల్యాణ్ గారు శస్త్రచికిత్స అనంతరం త్వరగా, సంపూర్ణంగా కోలుకోవాలని ఆశిస్తున్నాను" అని తన పోస్టులో జగన్ పేర్కొన్నారు.

## మహిళా బిల్లుపై కేంద్రం తదుపరి అడుగులు !

**మొదటిపేజీ తరువాయి -** చేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, అవసరమైన సాంకేతిక మార్పులతో బిల్లును తిరిగి పార్లమెంటులో ప్రవేశపెట్టే అంశాన్ని కూడా కేంద్రం పరిశీలిస్తున్నట్లు సమాచారం.

## హైదరాబాదులో ఈదురుగాలులు, వడగళ్ల వాన బీభత్సం

హైదరాబాద్ నగరంలో ఆదివారం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం నుంచి ఎండలు మండిపోగా, మధ్యాహ్నం తర్వాత ఆకస్మికంగా ఆకాశం మేఘావృతమైంది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. చాలాచోట్ల వడగళ్లు కూడా పడటంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.ఈదురు గాలుల ధాటికి చింతల్, పద్మనగర్ ప్రాంతాల్లో ఒక భారీ చెట్టు వేర్లతో సహా కూలిపోయింది. దీని ప్రభావంతో రెండు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. ఈ ఘటనలో పలు ద్విచక్ర వాహనాలు దెబ్బతిన్నాయి. అయితే, ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, సికింద్రాబాద్, జీడిమెట్ల, కొంపల్లి, దుండిగల్, నిజాంపేట, బాలానగర్ సహా నగరంలోని అనేక ప్రాంతాల్లో వడగండ్ల వాన ప్రభావం చూపింది.ఇదిలా ఉండగా, హైదరాబాద్‌లో రాత్రి 7 గంటల వరకు భారీ వర్షం కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, వికారాబాద్ సహా మరికొన్ని జిల్లాలకు యెల్లో అలర్ట్ ప్రకటించింది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచించారు.

# క్రమంగా కోలుకుంటున్నాను

**మొదటిపేజీ తరువాయి -** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తాను క్రమంగా కోలుకుంటున్నానని వెల్లడించారు. ఇటీవల హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో శనివారం నాడు శస్త్రచికిత్స విజయవంతంగా జరిగింది. పవన్ కల్యాణ్ కొంతకాలంగా సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నట్టు తెలుస్తోంది. సర్జరీ విజయవంతమైన నేపథ్యంలో తన ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని ఆకాంక్షించిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సినీ ప్రముఖులతో పాటు యావత్ ప్రజానీకానికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పలువురు నేతల ట్వీట్లకు స్పందిస్తూ, తన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై ఆయన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందించారు. "కల్యాణ్ బాబుకు వైద్య ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. ప్రస్తుతం ఆయన క్షేమంగా, నిలకడగా కోలుకుంటున్నారు. వైద్యుల సూచన మేరకు, సాధారణ కార్యకలాపాల్లోకి తిరిగి రావడానికి సుమారు వారం రోజులు పట్టవచ్చు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీ అందరి ప్రేమకు, ప్రార్థనలకు ధన్యవాదాలు" అని చిరంజీవి పేర్కొన్నారు. దీనికి పవన్ కల్యాణ్ స్పందిస్తూ, "ధన్యవాదాలు



అన్నయ్య. మీ ప్రేమ, ఆశీస్సులు, నిరంతర సంరక్షణకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ మాటలు వెచ్చదనాన్ని, రక్షణను, బలాన్ని ఇస్తాయి. మీ ఆశీస్సులతో త్వరలోనే కోలుకుని తిరిగి ప్రజాసేవకు వస్తాను" అని బదులిచ్చారు.మరో సోదరుడు, జనసేన ఎమ్మెల్సీ నాగబాబు కూడా పవన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. "మన ప్రియతమ నాయకుడు పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స విజయవంతమైంది. ఆయన కొన్ని రోజులు విశ్రాంతి తీసుకుని, నూతన శక్తితో తిరిగి వస్తారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మనమందరం ప్రార్థిద్దాం" అని పోస్ట్ చేశారు.మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కూడా పవన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఎక్స్ లో పోస్ట్ చేశారు. దీనికి పవన్ స్పందిస్తూ, "నా ఆరోగ్యం, కోలుకోవడం కోసం మీరు తెలిపిన శుభాకాంక్షలకు ధన్యవాదాలు వైఎస్ జగన్ గారూ. నేను క్రమంగా కోలుకుంటున్నాను. మీ ఆదరణకు కృతజ్ఞుడను" అని బదులిచ్చారు.వీరితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నారాయణ, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తదితరులు పవన్ కల్యాణ్ కోలుకోవాలం తమ సందేశాల్లో పేర్కొన్నారు. సినీ పరిశ్రమ నుంచి జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, సాయి ధరమ్ తేజ్ వంటి ప్రముఖులు కూడా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అందరి ప్రేమ, ఆప్యాయతలకు పవన్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం పవన్ కల్యాణ్ ఆరోగ్యం నిలకడగా ఉందని, పూర్తి విశ్రాంతి అనంతరం త్వరలోనే విధుల్లో చేరతారని జనసేన వర్గాలు తెలిపాయి.

# చెన్నై సూపర్ 6...



**మొదటిపేజీ తరువాయి -** తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్, చెన్నై జిల్లాను లక్ష్యంగా చేసుకుని 'చెన్నై సూపర్ 6' పేరుతో ఒక ప్రత్యేక ఎన్నికల మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేశారు. నగర మౌలిక సదుపాయాలు, రవాణా, పట్టణ సౌకర్యాలు, భవిష్యత్ ఆర్థిక వృద్ధి వంటి ఆరు కీలక రంగాల్లో మొత్తం 20 హామీలను ఇందులో పొందుపరిచారు.పట్టణ రవాణా వ్యవస్థను మెరుగుపరచడంలో భాగంగా, చివరి మైలు కనెక్టివిటీ కోసం 1,000 కొత్త మినీ బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు డీఎంకే హామీ ఇచ్చింది. ఈ బస్సులు వీధులను బస్టాప్‌లు, మెట్రో స్టేషన్లు, రైల్వే హబ్‌లతో కలుపుతాయి. దీనికి తోడు, ట్రాఫిక్ రద్దీని తగ్గించి, ప్రయాణ సమయాన్ని 25 శాతం వరకు తగ్గించేందుకు ఏఐ (ఏఐ) ఆధారిత ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను తీసుకొస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు.కీలకమైన మౌలిక వసతుల ప్రాజెక్టుల పూర్తికి స్పష్టమైన గడువులను నిర్దేశించారు. ఎన్నూర్ నుంచి పూంజేరి వరకు చెన్నై పెరిఫెరల్ రోడ్ ప్రాజెక్టుతో సహా పదికి పైగా ప్రధాన పథకాలను 2027 నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. మెట్రో రైలు విస్తరణ, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులను 2028 నాటికి, భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్టులను 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2029 నాటికి ప్రపంచ స్థాయి రహదారి మౌలిక వసతులను కల్పిస్తామని హామీ ఇచ్చారు.భవిష్యత్ ఆర్థిక వ్యవస్థను దృష్టిలో ఉంచుకుని, రూ.10,000 కోట్ల పెట్టుబడితో 'గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఏఐ, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్ వంటి రంగాలపై దృష్టి సారించే ఈ కేంద్రం ద్వారా 20,000 అధిక వేతన ఉద్యోగాలను సృష్టిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు, వీధికుక్కల సమస్యకు శాస్త్రీయ పరిష్కారంగా, యానిమల్ బెర్త్ కంట్రోల్ కార్యక్రమాన్ని బలోపేతం చేస్తామని, వెటర్నరీ వైద్యులు, డాగ్ క్యాచర్ల సంఖ్యను మూడు రెట్లు పెంచుతామని తెలిపారు. వీటితో పాటు, మెట్రో వాటర్ కనెక్షన్లు లేని ప్రాంతాల్లో ఆర్వో ప్లాంట్లు, అన్ని నివాస ప్రాంతాల్లో హై-ఇంటెన్సిటీ వీధి దీపాలు వంటి హామీలను కూడా ఈ మేనిఫెస్టోలో పొందుపరిచారు.

# ఒప్పందానికి ఒప్పుకోకపోతే విధ్వంసమే

**మొదటిపేజీ తరువాయి -** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్‌కు మరోసారి తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు. ఒప్పందానికి అంగీకరించకపోతే ఇరాన్‌లోని ప్రతి విద్యుత్ కేంద్రాన్ని, ప్రతి వంతెనను నాశనం చేస్తామని స్పష్టం చేశారు. అయితే, ఇదే సమయంలో ఇరు దేశాల మధ్య చర్చల కోసం రేపు (ఏప్రిల్ 20న) అమెరికా ప్రతినిధి బృందం పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌కు వెళ్లనుందని వెల్లడించారు.ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. "మేం చాలా న్యాయమైన ఒప్పందాన్ని ప్రతిపాదిస్తున్నాం. దానికి వారు అంగీకరిస్తారని ఆశిస్తున్నాం. ఒకవేళ ఒప్పుకోకపోతే, ఇరాన్‌లోని ప్రతి విద్యుత్ కేంద్రాన్ని, ప్రతి వంతెనను అమెరికా కూల్చేస్తుంది. ఇకపై మంచిగా వ్యవహరించేది లేదు" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇరాన్ హంతక యంత్రాంగాన్ని అంతం చేసే సమయం వచ్చిందని, గత 47 ఏళ్లుగా ఇతర అధ్యక్షులు చేయలేని పనిని తాను చేస్తానని అన్నారు. గతంలో ఏప్రిల్ 11న ఇస్లామాబాద్‌లో పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో జరిగిన చర్చలు విఫలమయ్యాయి. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిలిపివేయాలని అమెరికా డిమాండ్ చేయగా, తమపై విధించిన ఆంక్షలు ఎత్తివేసి, స్తంభింపజేసిన ఆస్తులను విడుదల చేయాలని ఇరాన్ కోరింది. ఆ చర్చలు విఫలమవ్వడంతో హార్మూజ్ జలసంధిలో అమెరికా నావికాదళ దిగ్బంధనం విధించగా, దానికి ప్రతిగా ఇరాన్ ఆ జలసంధిని మూసివేసింది.కాగా, హార్మూజ్ జలసంధిలో ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని ట్రంప్ ఆదివారం ఆరోపించారు. ఫ్రాన్స్, బ్రిటన్‌కు చెందిన నౌకలపై ఇరాన్ కాల్పులు జరిపిందని తెలిపారు. జలసంధిని మూసివేయడం వల్ల ఇరాన్‌కే రోజుకు 500 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుం దని



అన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన నేపథ్యంలో సోమవారం జరగనున్న చర్చలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# గవర్నర్‌తో సీఎం రేవంత్ భేటీ

**మొదటిపేజీ తరువాయి -** ఆరు నెలలు పూర్తి కానుంది. 6 మాసాల్లోపు ఏదో ఒక సభలో సభ్యుడిగా ఉండాల్సిన అవసరం ఉంది. గవర్నర్ ఆమోదించకపోతే ఈ నెల 30 తర్వాత అజారుద్దీన్ పదవి కోల్పోయే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే గవర్నర్‌ను సీఎం కలిసినట్లుగా తెలిసింది. దీంతో పాటు విద్యారంగానికి సంబంధించి పలు అంశాలు వారి మధ్య చర్చకు వచ్చినట్లుగా ముఖ్యమంత్రి కార్యాలయం ఎక్స్‌లో పేర్కొంది.తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును పట్టి పిడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అంతం చేయడమే లక్ష్యంగా లోక్‌భవన్‌లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. తెలంగాణ యువతను,విద్యా వ్యవస్థను మాదకద్రవ్యాల బారి నుంచి రక్షించేందుకు ప్రభుత్వం, లోక్ భవన్ కలిసి కార్యాచరణ సిద్ధం చేస్తున్నాయి. దాదాపు గంటకు పైగా సాగిన ఈ సమావేశంలో గవర్నర్ పలు నిర్మాణాత్మక సూచనలు చేశారని ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటించింది. విద్యార్థులు విద్యాసంస్థల్లో అడుగుపెట్టే తొలి రోజే డ్రగ్స్‌కు వ్యతిరేకంగా దృఢ నిశ్చయంతో ఉండాలని గవర్నర్ సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో అడ్మిషన్ పొందే సమయంలోనే 'మేము మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటాం వాటిని ప్రోత్సహించం' అని విద్యార్థుల నుంచి అధికారికంగా ప్రమాణ పత్రం తీసుకోవాలని సూచించారు.సీఎంకు పలు కీలక సూచనలు చేసిన గవర్నర్ : విద్యాసంస్థల్లో కేవలం చదువు మాత్రమే కాకుండా, డ్రగ్స్



వల్ల కలిగే అనర్థాలపై నిరంతరం అవగాహన కల్పించాలని, విద్యార్థులతో సామూహిక ప్రమాణాలు చేయించాలని సీఎం రేవంత్ రెడ్డికి గవర్నర్ సూచించారు. మాదకద్రవ్యాల నివారణపై రాష్ట్రస్థాయిలో చైతన్యం తీసుకురావడానికి జూన్ 12న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో గవర్నర్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించనుంది. ఈ సభ ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు, యువతకు డ్రగ్స్ లేని సమాజం ప్రాముఖ్యతను వివరించనున్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలపై రేవంత్ రెడ్డితో గవర్నర్ చర్చించారు. కేవలం డ్రగ్స్ అంశమే కాకుండా, రాష్ట్రంలోని విద్యా రంగంలో మౌలిక వసతులు, యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న విద్యావేత్తల పోస్టులు, ఉన్నత విద్యా ప్రమాణాల మెరుగుదలపై భేటీలో చర్చకు వచ్చినట్లుగా తెలిసింది. విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా విద్యా సంస్థల పనితీరు ఉండాలని పేర్కొన్నారు.గవర్నర్ చేసిన ప్రతిపాదనల పట్ల రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. ఆయన సూచించిన విధంగా అడ్మిషన్ల సమయంలో అఫిడవిట్లు తీసుకోవడం, విద్యార్థులతో ప్రమాణం చేయించడం వంటి అంశాలను తక్షణమే అమలు చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. జూన్ 12న జరగబోయే కార్యక్రమానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి నెలకొన్న ఉత్కంఠను తొలగించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గంలో కొనసాగుతున్న మహమ్మద్ అజారుద్దీన్ పదవికి ఈ నెలాఖరుతో గడువు ముగియనుంది. రాజ్యాంగం ప్రకారం, ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీ కాకుండా మంత్రిగా ప్రమాణం చేసిన వ్యక్తి, ఆరు నెలల లోపు ఏదో ఒక సభలో సభ్యుడిగా ఎన్నిక కావాలి. అజారుద్దీన్ మంత్రి పదవి చేపట్టి ఈ నెల 30 నాటికి ఆరు నెలలు పూర్తి కానున్నాయి. ఒకవేళ ఈలోగా గవర్నర్ ఆయన ఎమ్మెల్సీ నియామక ఫైల్‌పై సంతకం చేయకుంటే, ఆయన తన మంత్రి పదవిని కోల్పోయే ప్రమాదం ఉంది.శనివారం ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి గవర్నర్‌ను కలిసి రాజ్యాంగపరమైన చిక్కులు రాకుండా వివరణ ఇచ్చారు. గతంలో కోర్టులో ఉన్న సాంకేతిక ఇబ్బందులు తొలగిపోయినందున, తక్షణమే ఆమోద ముద్ర వేయాలని గవర్నర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

# వరంగల్ విమానాశ్రయానికి త్వరలో శంకుస్థాపన

**మొదటిపేజీ తరువాయి -** వరంగల్ విమానాశ్రయానికి త్వరలో శంకుస్థాపన చేస్తామని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సచివాలయంలో ఎయిర్ పోర్ట్ అథారిటీ సదరన్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజ్‌కిషోర్, ఏవియేషన్ డైరెక్టర్ భరత్ రెడ్డి, ఇతర అధికారులతో విమానాశ్రయాల ఏర్పాటుపై మంత్రి సమీక్ష నిర్వహించారు. వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెంలో విమానాశ్రయాల నిర్మాణంపై సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, సాంకేతిక అనుమతులు, మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ పనులను త్వరితగతిన ముందుకు తీసుకువెళ్లాలని అధికారులకు సూచించారు. వరంగల్ విమానాశ్రయానికి సంబంధించి ఇప్పటికే సుమారు 953 ఎకరాల భూమిని సేకరించి కేంద్రానికి అప్పగించిన విషయాన్ని గుర్తు చేశారు.త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. డిఫెన్స్, సివిల్ ఏవియేషన్, తెలంగాణ ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో ఆదిలాబాద్ విమానాశ్రయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గతంలో ప్రతిపాదించిన స్థలం విమానాశ్రయ నిర్మాణానికి అనుకూలంగా లేదని కేంద్ర పౌర విమానయాన శాఖ తెలిపిన నేపథ్యంలో, దీనిపై మరింత లోతైన అధ్యయనం చేసి సాధ్యాసాధ్యాలపై నివేదిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.



RNI TGTEL/25/A5065



## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 19 (వార్తా సంధ్య) :** మార్చి 20వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి: కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 19 (వార్త సంధ్య) :** జిల్లాలో ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ అంకిత్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ప్రత్యేకంగా 14 అంకెల ఫార్మర్ ఐడి అందించే కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ నమోదు ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలైన పీఎం కిసాన్, రైతు భరోసా, రుణమాఫీ తదితర లబ్ధులు పొందేందుకు సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. రైతులు ఆధార్, భూ యాజమాన్య పాస్‌బుక్, మొబైల్ నంబర్‌తో సమీప వ్యవసాయ అధికారులు లేదా మీ సేవ కేంద్రాలను సంప్రదించి వెంటనే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు.

## ఆయుష్ లో హోమియో కు తాళం

**6 నెలలుగా కనిపించని డాక్టర్ జాడ**

**హోమియో సేవలు శూన్యం ప్రజల నమ్మకానికి దెబ్బ !**





**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 19 (వార్త సంధ్య):** ఒకప్పుడు రోగులతో నిత్యం రద్దీగా ఉండే చంద్రుగొండ లోని ప్రభుత్వ హోమియో వైద్యశాల ప్రస్తుతం నిశ్శబ్దంగా మారింది. హోమియో వైద్యం పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకం కారణంగా ఈ ఆసుపత్రి గతంలో మంచి ఆదరణ పొందింది. అయితే గత ఆరు నెలలుగా ఇక్కడ వైద్యుడు లేకపోవడం వల్ల వైద్య సేవలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వైద్యుడి ఖాళీ పోస్టును ఇప్పటివరకు భర్తీ చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తోంది. ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన నిర్ధారణ, పర్యవేక్షణ లేకపోవడంతో కేవలం మందులు మాత్రమే ఇచ్చి పంపిస్తున్న పరిస్థితి నెలకొంది. దీంతో రోగులు పూర్తి స్థాయి చికిత్స పొందలేక ఇబ్బందులు పడుతున్నారు. మండలంతో పాటు సమీప గ్రామాలు, దూర ప్రాంతాల నుండి కూడా రోజుకు వందమందికి పైగా రోగులు వివిధ ఆరోగ్య సమస్యలతో ఈ ఆసుపత్రిని ఆశ్రయించేవారు. ఇక్కడ అందించే హోమియో మందులతో అనేక మంది రోగులు ఉపశమనం పొందడంతో ఈ వైద్యంపై విశ్వాసం మరింత పెరిగింది. కానీ ప్రస్తుతం వైద్యుడు లేకపోవడం వల్ల రోగులు తిరిగి ప్రైవేట్ ఆసుపత్రుల వైపు మొగ్గు చూపాల్సి వస్తోంది. ఇది ఆర్థికంగా బలహీన వర్గాలపై మరింత భారం పడే పరిస్థితిని తీసుకువచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే హోమియో వైద్యుడిని నియమించి, ఆసుపత్రిలో పూర్తి స్థాయి వైద్య సేవలను పునరుద్ధరించాలని ప్రజలు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## త్యాగాలకు విలువలేని డీసీసీ కమిటీలో నేను ఉండలేను

**వలసవాదులకు ప్రాధాన్యం సీనియర్ నేతలకు అన్యాయం**

**డీసీసీ నూతన జిల్లా కమిటీ లో సీనియర్ నేతలకు మొండి చేయి**

**కష్టపడ్డ వారికి ఇవ్వండి వలసలు వచ్చిన వారికి కాదు**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నూతన కమిటీ పై ఎంపీటీసీ కసనబోయిన భద్రం ఆగ్రహం**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 19 (వార్త సంధ్య) :** కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మళ్లీ బహిర్గతమయ్యాయి. డీసీసీ నూతన జిల్లా కమిటీ పై మాజీ ఎంపీటీసీ కసనబోయిన భద్రం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. త్యాగాలకు విలువలేని జిల్లా కమిటీలో కొనసాగలేనని స్పష్టం చేశారు. పీసీసీ నియమ నిబంధనలు పాటించకుండా కమిటీని ఏర్పాటు చేశారని, ఐదేళ్లకు పైగా పార్టీకి సేవలందించిన సీనియర్ నాయకులకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉన్నప్పటికీ వారిని పూర్తిగా పక్కనపెట్టారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వం కూడా లేని వ్యక్తులకు పదవులు కేటాయించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పార్టీ పరిస్థితి బలహీనంగా ఉన్న సమయంలో కూడా ఎన్ని ప్రలోభాలు వచ్చినా పార్టీని విడవకుండా కట్టుబడి పనిచేసిన నాయకులను అవమానించడం దుర్మార్గమని భద్రం ఆవేదన వ్యక్తం చేశారు. తాను తాతల కాలం నుంచి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ వార్డు మెంబర్‌గా, ఎంపీటీసీగా ప్రజా సేవలో నిలిచినప్పటికీ ప్రస్తుతం గౌరవం దక్కడం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర నాయకత్వం జోక్యం చేసుకుని నూతన కమిటీని పునర్విమర్శించి, వలసవాదులను తొలగించి సీనియర్ నాయకులకు సముచిత స్థానం కల్పించాలని భద్రం డిమాండ్ చేశారు. లేదంటే పార్టీ అంతర్గత విభేదాలు మరింత ముదిరే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

## లోక్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వక భేటీ.



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఏప్రిల్ 19 :** హాజరైన మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి విద్యారంగానికి సంబంధించి వివిధ అంశాలపై సీఎంతో చర్చించిన గవర్నర్. విద్యా సంస్థల్లో మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కల్పించాలని సూచించిన గవర్నర్ ఇందుకు సంబంధించి విద్యార్థులతో ప్రమాణం చేయించేలా చర్యలు తీసుకోవాలన్న గవర్నర్ జూన్ 12 న ఎల్బీస్టేడియంలో గవర్నర్ ఆధ్వర్యంలో చేపట్టనున్న అవగాహన కార్యక్రమంపై సీఎంతో చర్చించిన గవర్నర్. పాఠశాలలు, కళాశాలల్లో అడ్మిషన్ల సమయంలోనే మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రమాణపత్రం తీసుకోవాలని సూచించిన గవర్నర్. గవర్నర్ సూచనలు అన్నింటినీ పరిగణనలోకి తీసుకుని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసిన సీఎం

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా వై. శ్రీనివాస్ రెడ్డి

**పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్న శ్రీనివాస్ రెడ్డి**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 19 (వార్త సంధ్య) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలు చేపట్టిన వై. శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నిర్మాణం, కార్యక్రమాల విజయవంతమైన అమలు, అలాగే ప్రజా ప్రభుత్వ సంక్షేమఅభివృద్ధి పథకాల అమలులో తన వంతు పాత్రను సమర్థంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వర రావు, ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, అలాగే డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న తో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులు, పార్టీ కార్యకర్తలందరికీ ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# మట్టి అక్రమాలపై కరువైన రెవెన్యూ నిఘా...

**మంథనిలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా**

**ఇష్టారాజ్యాంగా ఎర్ర మట్టి తవ్వకాలు...**

**రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం...**

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్**



**పెద్దపల్లి, మంథని, ఏప్రిల్ 19 (వార్త సంధ్య) :** మట్టి మాఫియా దందా జోరుగా సాగుతుంది అనుమతులు లేకపోయినా,పరిమితికి మించి తవ్వకాలు జరుపుతూ,అక్రమంగా మట్టిని తరలిస్తూ పర్యావరణానికి, ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. మంథనిలో మట్టి మాఫియా అక్రమ మట్టి తరలించడంలో ప్రతి ఆదివారం ఒక రూటు మార్చుతుంది గత వారం గాడుదల గండి సమీపంలో అడవిలోని ఎర్రమట్టిని అక్రమంగా తరలించిన మాఫియా ఈ ఆదివారం బిట్టుపల్లి,రచ్చపల్లి శివారులోని ఎర్ర మట్టిని తరలించడంలో తమ కొత్త వ్యూహాన్ని అనుసరించారు. సంబంధిత అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రభుత్వ భూముల నుండి సైతం ఎర్రమట్టిని అక్రమంగా తరలించడం జరిగింది గత రెండు వారాలుగా మంథనిలో అక్రమ మట్టి రవాణా కొనసాగుతున్న విషయం పలు పత్రికల ద్వారా రెవెన్యూ అధికారులకు చేరినప్పటికిని రెవెన్యూ అధికారులు స్థానికంగా ఉండకపోవడం వలన అక్రమ మట్టి వ్యాపారస్తులు అదును చూసుకొని ఆదివారం వేళ మట్టిని అక్రమంగా తరలించుకొని సొమ్ము చేసుకుంటున్నారు. మంథనిలోని పలు గ్రామాల్లో నూతన గృహ నిర్మాణాలకు,ప్రభుత్వ కార్యాలయాల పనులకు యదేచ్ఛగా అక్రమ మట్టిని తరలిస్తూ రోజు వందల సంఖ్యలో ట్రాక్టర్లను పెట్టి ఒక్కో ట్రాక్టర్ కు వెయ్యి నుండి పన్నెండు వందల వరకు తీసుకొని లక్షల గడిస్తున్నారు. అక్రమ మట్టి దందాకు ఎలాంటి అనుమతులు లేకుండానే గుత్తేదారులు అక్రమంగా ఎర్రమట్టిని తరలిస్తున్నారు.ఈ విషయం పై సంబంధిత రెవెన్యూ అధికారులకు సమాచారం అందించినప్పటికీని అధికారులు స్పందించకపోవడం వారి నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం,ఇప్పటికైనా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోకపోవడం వెనక ఆంతర్యం ఉందనడంలో సందేహం లేదు. మండల తహసీల్దార్ కార్యాలయానికి కూత వేటు దూరంలో అక్రమ మట్టి దందా నడుస్తున్న అధికారులకు సమాచారం అందించినప్పటికీని తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది గానీ,ఆర్డీవో కార్యాలయ సిబ్బంది గానీ స్పందించకపోవడం చాలా బాధాకరం. ఈ అక్రమ మట్టి రవాణాను సంబంధిత రెవెన్యూ అధికారులు పట్టించుకోని అక్రమ మట్టి రవాణా చేస్తున్న మట్టి మాఫియా పై చర్యలు తీసుకోకుంటే రెవెన్యూ అధికారుల పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఈ అక్రమ మట్టి తరలింపును అడ్డుకోవాలని,అక్రమ మట్టి తవ్వకాలు జరుపుతున్న వారి పై చర్యలు తీసుకొని అక్రమ మట్టి రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టర్లను జెసిబిలను వెంటనే సీజ్ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ డిమాండ్ చేసాడు.

## ధర్మ వాణి కార్యక్రమం 20వ తేదీన

**హైద్రాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) ఏప్రిల్ 19 :** దేవాదాయ శాఖ కమిషనర్, హైదరాబాద్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ధర్మవాణీ కార్యక్రమం ఈనెల 20వ తేది సోమవారం రోజు నిర్వహించడంలేదని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు నేడొక ప్రకటనలో తెలిపారు. ధర్మవాణిలో తమ సమస్యల ప్రస్తావనకు కోసం వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకూడదని, ఇట్టి ధర్మవాణి కార్యక్రమం రద్దు విషయాన్ని గమనించగలరని ఆ ప్రకటనలో ఆయన తెలిపారు.

## కొత్తగూడెంలో ఘనంగా పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



**కొత్తగూడెం కార్పొరేషన్, ఏప్రిల్ 19 (వార్తా సంధ్య) :** కొత్తగూడెం పట్టణంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ బీమా శ్రీధర్ మాట్లాడుతూ, కొత్తగూడెం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలంగా నిలిచిందని పేర్కొన్నారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో పార్టీ మరింత బలపడుతూ ముందుకు సాగుతోందని చెప్పారు. అలాగే, నియోజకవర్గంలో బిఆర్ఎస్‌ను ఎదుర్కొనే శక్తి ఇతర పార్టీలకు లేదని ఆయన స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు వచ్చినా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఎల్లప్పుడూ అండగా ఉంటారని బీమా శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కాపు సీతా మహాలక్ష్మి, మాజీ ఎంపీపీ బాధవత్ శాంతి, మాదాసు పద్మ, డీకొండ సునీత, కార్పొరేటర్ బీమా శ్రీవల్లి, సాగర్, మాజీ కౌన్సిలర్ రుక్మాంగాధర్ భండారి, అంబుల వేణు, బొమ్మిడి రమాకాంత్, బొమ్మిడి శ్రీకాంత్, ఎండి రఫీ, గోపి, కాసుల కిరణ్, పాషా, మద్దెల సుధీర్, జూలూరి రాజేష్, వేమూరి శివ, బొందుగుల శ్రీధర్, అహ్మద్, కరాటే శ్రీనివాస్, సునీల్, గంగాధర్, ఉప సర్పంచ్ దుర్గేష్, రమేష్ గౌడ్, చుంచుపల్లి మండల సర్పంచ్‌లు శ్రీకాంత్, బలరాం, కన్ని, సుజాత నగర్ నాయకులు జగన్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరై వేడుకలను విజయవంతం చేశారు.


## ఆర్టీసీ కార్మిక సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరపాలి



**పెద్దపల్లి, మంథని, ఏప్రిల్ 19 (వార్త సంధ్య) :** స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ ) ఆధ్వర్యంలో ఆదివారం మంథనిలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి మంథనిలోని అన్ని కార్మిక సంఘాలను ఆహ్వానించారు .ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన మహాలక్ష్మి స్కీంను ఆర్టీసీ కార్మికులు విజయవంతం చేస్తున్నారని, ఈ క్రమంలో వారు అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటున్నారని అన్నారు. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. సమ్మె కార్మికుల హక్కు అని, దానిని నిర్వీర్యం చేసే చర్యలు ప్రభుత్వం విడనాడాలని అన్నారు. విద్యుత్ బస్సుల పేరుతో కార్మికులను ఇతర రీజియన్లకు పంపే చర్యలను మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల ఉద్యమానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గొర్రెంకల సురేష్,కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగన్న ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి వేల్పుల సురేష్ , కార్మిక సంఘం నాయకులు సర్వర్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కుక్క కరిచిన చిన్న బాబుకు సర్జరీ తో చికిత్స సంపూర్ణం





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 19 (వార్త సంధ్య) :** పెద్దపల్లి జిల్లా అందుగుల పల్లి గ్రామానికి చెందిన చిన్న బాబు వయస్సు ఒక్క సంవత్సరం ను నిన్న వాళ్ళ ఊర్లో కుక్క తీవ్రంగా కరవడం జరిగింది. వెంటనే ఆ బాబును వాళ్ళ తండ్రి దండ్రులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు రావడం జరిగింది. స్పందించిన పిల్లల డాక్టర్లు ఆ బాబును అడ్మిట్ చేసుకొని చికిత్స ప్రారంభించారు. ఏ ఆర్ వి ఇంజక్షన్ తో సహా ఖరీదైన ఇమ్మునోగ్లోబులిన్ ఇంజెక్షన్ ఇవ్వడం జరిగింది. వైద్యులు అన్ని రకాల పరీక్షలు చేపించి ఈ రోజు ఆ బాబుకు తగిన జాగ్రత్తలు తీసుకొని కుక్క కరిచిన తీవ్ర గాయాల కు తగిన శస్త్ర చికిత్స చేసి ఆ బాలుడి కి పూర్తి ఉపశమనం కల్పించారు. ఈ శస్త్ర చికిత్సలో పాల్గొన్న డాక్టర్ కుమారస్వామి, జనరల్ సర్జన్ మరియు డాక్టర్ రామం, అనస్థీషియా వైద్య బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు మరియు ఆ బాబు యొక్క తల్లిదండ్రులు ప్రత్యేకంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు,యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలని, మరియు ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ ని కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలందికి సూపరింటెండెంట్ చేయు విజ్ఞప్తి ఏమనగా వారికి సంబందించిన పేషెంట్ హాస్పిటల్ లో ఉన్న సమయంలో సానిటేషన్ గురించి గాని, వాష్ రూమ్ శుభ్రత గురించి గాని ఎవరైనా డబ్బులు అడిగినా మరియు ఏ ఇతర సమస్య ఉన్నా కూడా నర్సింగ్ సూపరింటెండెంట్ ని, ఆర్ఎంఓ ని,నేరుగా సూపరింటెండెంట్ ని సంప్రదిశీచగలరు లేని యెడల ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్ లో ఇవ్వవచ్చు, వారి సమస్యని వెంటనే పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాం అని సూపరింటెండెంట్ తెలియచేయడమైనది మరియు ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని రకముల సేవలు ఉచితం ఎవ్వరికి లంచం ఇవ్వరాదు అని తెలియచేసారు.

## దుబ్బాకలో ఘనంగా నిశ్చితార్థ వేడుకలు





**దుబ్బాక ప్రతినిధి ఏప్రిల్ 19(వార్త సంధ్య ) :** దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ పార్టీ జిల్లా నాయకులు కిష్టమ్మ గారి సుభాష్ రెడ్డి కుమార్తె కరిష్మా రెడ్డి భరద్వాజ్ రెడ్డి ల నిశ్చితార్థ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ శుభకార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# రైతన్నలు ఆందోళన వద్దు .. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**మంత్రి శ్రీధర్ బాబు కృషితో వేగంగా ధాన్యం కొనుగోళ్లు**

**మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న**



**పెద్దపల్లి, మంథని, ఏప్రిల్ 19( వార్త సంధ్య) :** అన్నదాతలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న స్పష్టం చేశారు. ఆదివారం మంథని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని వెంకన్న కొనియాడారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మంత్రి ఇప్పటికే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని, కలెక్టర్ ఆధ్వర్యంలో కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మిల్లుల వద్ద తరుగు పేరుతో జరిగిన దోపిడీకి ఈ ప్రభుత్వం అడ్డుకట్ట వేసిందని, మిల్లుల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఊరటనిచ్చిందని పేర్కొన్నారు.

ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుంటే, ఓర్వలేక ప్రతిపక్షాలు అర్థం లేని విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమం కోసం పెట్టుబడి సహాయం, రైతు బీమా వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. సోమవారం కాటారంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభకు మంథని నియోజకవర్గం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముస్కుల ప్రశాంత్ రెడ్డి, డైరెక్టర్ లు మంథని సదానందం, కనబోయిన ఓదెలు,ఎండీ అంకుస్, రేగల్ల రామ్మోహన్ రావు, ఉదరి శంకర్, రావికంటి వెంకటేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మబ్బు తిరుపతి, గొల్లపల్లి శ్రీనివాస్, అక్కపాక సదయ్య, రైతులు శీలం సత్య నారాయణ రెడ్డి, బొట్ల సత్తయ్య, శీలం రాజిరెడ్డి, బొడ్డు రాధా, బందెల శ్రీనివాస్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా





**దుబ్బాక ప్రతినిధి ఏప్రిల్ 19(వార్త సంధ్య ) :** దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి వంశీధర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ముత్తంగి భూమయ్య, మాజీ ఎంపీటీసీ మంద చంద్రసాగర్, జిల్లా నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూతురి సుమలత, ఆత్మ కమిటీ డైరెక్టర్ సతీష్, సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం, పాతూరి వెంకట్ రెడ్డి, సురేందర్ రెడ్డి, కూతురి కుమారస్వామి, సందిరి శరత్ రెడ్డి, షేర్ పల్లి స్వామి, ఎర్రోళ్ల బాల్ నర్స్, కాకి కొండలు, దేవర మైపాల్ యాదవ్, మధుగని వెంకట్, ఎదురు బాల్ రాజ్, పయ్యావుల భూమయ్య, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి సేవలను కొనియాడుతూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు 'జాతీయ ప్రజా సంబంధాల దినోత్సవం'

**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) ఏప్రిల్ 19 :** సందర్భంగా పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్లాజా హోటల్‌లో 4వ తెలంగాణ ప్రజా సంబంధాల సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ 'కార్పొరేట్ వీడియో ప్రొడక్షన్' విభాగంలో ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి మరియు టీజీఎఫ్‌డీసీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి ప్రియాంక ఐఏఎస్ ఈ అవార్డును టీజీఎఫ్‌డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎల్.ఎల్.ఆర్. కిషోర్ బాబుకు అందజేశారు.

## దుబ్బాకలో ఘనంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు





**దుబ్బాక ప్రతినిధి ఏప్రిల్ 19(వార్త సంధ్య ) :** దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని భూంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి )లో ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరి వెంకటస్వామి గౌడ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి మానవతా సేవ చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజలకు సేవ చేయడం కంటే గొప్ప పండుగ లేదు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడే నాయకుడు" అని పేర్కొన్నారు. అనంతరం రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్, యూత్ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లన్న గారి వంశీధర్ రెడ్డి, సర్పంచులు నీల ప్రభాకర్, అన్నబోయిన చంద్రశేఖర్, ఉప సర్పంచ్ జీడిపల్లి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూతురి సుమలత, ఆత్మ కమిటీ డైరెక్టర్లు గాజుల రమేష్, సతీష్, దేవస్థానం డైరెక్టర్ పుదోజి ప్రభాకర్ చారి, మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస గౌడ్, మాజీ సర్పంచులు గుండా శంకర్, పెరిక మధు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, బాల్తే వెంకటేశం, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, ఉత్తం నరేష్, సద్ది శరత్ రెడ్డి, దేవర మహిపాల్, మధుగని వెంకట్, పంజా మహేందర్, బోరెడ్డి హనుమంత రెడ్డి, ఎదురు బాలరాజు, దోమకొండ రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## తిరువూరు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సర్దార్ గౌతు లచ్చన్న 20వ వర్ధంతి కార్యక్రమం.



**తిరువూరు, ఏప్రిల్ 19(వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు నియోజకవర్గం :** తిరువూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న 20వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త నల్లగట్ల స్వామిదాస్ అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సర్దార్ గౌతు లచ్చన్న అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాటం చేశారని ఆయన కొనియాడారు. భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత "సర్దార్" అనే గౌరవ బిరుదు పొందిన ప్రముఖ వ్యక్తిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయన ధైర్యసాహసాలు, కార్యదక్షతను మెచ్చిన ప్రజలే ఈ బిరుదును అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ ఎన్. సుధారాణి , జిల్లా పార్టీ కార్యదర్శి పరసా శ్రీనివాసరావు (బీరువాల బాబు), రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కలసాని నాగేశ్వరరావు , జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పి. నెహ్రూ , పట్టణ బీసీ సెల్ కన్వీనర్ అంజన్ కుమార్ , ఏ కొండూరు మండల బీసీ సెల్ అధ్యక్షులు శివ , జిల్లా పబ్లిసిటీ విభాగ ప్రధాన కార్యదర్శి & మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎరువ ప్రకాశ్ రెడ్డి, జిల్లా మైనారిటీ నాయకులు రాజ్ మహమ్మద్ , పట్టణ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వాకదని సైదులు ,పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు శీలి నాని , కోసూరి నాని, వర్ధిబోయిన సాయి కృష్ణ , పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరువూరు ఎమ్మెల్యే కార్యాలయం నందు గౌతు లచ్చన్న 20 వర్ధంతి కార్యక్రమం.



**తిరువూరు, ఏప్రిల్ 19 (వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజక వర్గం.** తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు కార్యాలయం నందు స్వాతంత్ర్య సమరయోధులు గౌతు లచ్చన్న 20 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన దేశసేవ, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాలు మరియు ప్రజల పట్ల ఉన్న నిబద్ధతను స్మరించుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ గౌతు లచ్చన్న జీవిత విశేషాలు, స్వాతంత్ర్య సమరంలో ఆయన పాత్ర, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం చేసిన సేవలను వివరించారు. ఆయన చూపిన మార్గంలో నే నడవాలని, సమాజానికి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

# మున్నూరుకాపుల జనాభాను తగ్గించడం, రాజకీయంగా, సామాజికంగా అణచివేసే కుట్రే..

**ఈ తీరును తీవ్రంగా ఖండించిన మున్నూరు కాపు ఎంపీలు, సీనియర్ నేతలు, ప్రముఖులు**

**రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మున్నూరుకాపు కుల గణన పూర్తి తప్పుల తడక అని ఆగ్రహం**

**కుల జనాభాను తగ్గించిన కుట్రలపై మున్నూరు కాపులు పోరాడాలని పిలుపు**

**కోకాపేటలో భవన నిర్మాణాన్ని వేగవంతం చేద్దాం..మున్నూరు కాపుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకుందామని నిర్ణయం**



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)ఏప్రిల్ 19:** మున్నూరు కాపులను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అణచివేసేందుకు ప్రభుత్వ స్థాయిలోనే కుట్రలు ప్రారంభమయ్యాయని, వీటిని తక్షణమే తిప్పికొట్టకపోతే కుల సమాజ ఉనికికే ప్రమాదం అని అన్ని పార్టీల మున్నూరుకాపు నేతలు స్పష్టం చేశారు. తమ హక్కులను కాపాడుకునేందుకు, తమ మీద జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొనేందుకు,పార్టీలు భావజాలాలకు అతీతంగా, తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సమాజమంతా ఐక్యం కావలసిన అత్యవసర పరిస్థితి తలెత్తిందనిడరాజకీయంగా, సామాజికంగా అణచివేయడానికి,ఆధిపత్య పాలక వర్గాలనుండి, మున్నూరుకాపుల మీద జరుగుతున్న ఉద్దేశపూర్వక దాడులను, వివక్షపూరిత ధోరణులను తీవ్రంగా తిప్పికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని కుల పెద్దలు స్పష్టం చేశారు. ఈ మేరకు బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్ పటేల్,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పటేల్,బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పటేల్ , పీసీసీ మాజీ అధ్యక్షులు, రాజ్యసభ మాజీ సభ్యులు వీ. హనుమంత రావు పటేల్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ పటేల్ తదితర ప్రముఖులతో మున్నూరు కాపు ఫౌండేషన్ ట్రస్ట్ బాధ్యులు సమావేశమయ్యారు. కాగా,గత ప్రభుత్వం మున్నూరుకాపు ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం కోకాపేటలో 5, ఎకరాల భూమి కేటాయించిన విషయం తెలిసిందే.మున్నూరుకాపు ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ స్థలంలో ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభ మయ్యాయి. ఆర్థిక వనరులు తదితర సమన్వయలోపాల కారణంగా పనులు ఆలస్యమ వుతున్న నేపథ్యంలో భవన నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు ఫౌండేషన్ ట్రస్ట్ బాధ్యుల ఆధ్వర్యంలో రెండు రోజుల ఢిల్లీ పర్యటన జరిగింది. ఈ సందర్భంగా మున్నూరుకాపు ఆత్మగౌరవ భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయడంతో పాటు, కులం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం గురించి సవివరంగా చర్చించారు. త్వరలో కుల పెద్దలు శ్రేయోభిలాషులు, దాతలు తదితరులతో సమావేశమై భవన నిర్మాణం పనులను వేగవంతం చేయాలని నిర్ణయించారు. అందుకోసం అవసరమయ్యే, వనరుల సమీకరణ సహా అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారని ఫౌండేషన్ ట్రస్ట్ బాధ్యులు ప్రకటించారు. అదే సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదలచేసిన కుల జనాభాలో మున్నూరు కాపుల సంఖ్యను అత్యంత తక్కువ చేసి చూపించడం దారుణమని సమావేశం ఆగ్రహం వ్యక్తం చేసింది. మున్నూరు కాపుల జనాభా సంఖ్యను తగ్గించి చూపడం యాదృచ్ఛికంగా జరిగింది కాదని, మున్నూరు కాపులను సామాజికంగా, రాజకీయంగా అణగదొక్కడానికే కుట్ర పూరితంగా జరిగిన పరిణామమని.. చర్చ సందర్భంగా కుల పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస అవగాహన, పరిజ్ఞానం లేకుండా, వాస్తవాలను గ్రహించకుండా,పరిగణలోకి తీసుకోకుండా మున్నూరు కాపుల సంఖ్యను తగ్గించి మూడు శాతంగా చూపించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండించారు. ఇందుకు సంబంధించి తక్షణమే కార్యాచరణ ప్రణాళికను రూపొందించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్నూరుకాపు సమాజాన్ని ఐక్యం చేసి హక్కులను కాపాడుకునే దిశగా పోరాటాలకు పిలుపునివ్వాలని నిర్ణయించారు. హైదరాబాద్ లో సమావేశమై ఇందుకు సంబంధించిన కార్యాచరణను ప్రకటించనున్నట్లు మున్నూరు కాపు సంఘం, ట్రస్ట్ ఫౌండేషన్ స్పష్టం చేసింది. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో మున్నూరుకాపు ఫౌండేషన్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి రౌతు కనకయ్య పటేల్, సభ్యులు మంగళారపు లక్ష్మణ్ పటేల్,పన్నాల విష్ణువర్ధన్ పటేల్,రమేష్ హజారి పటేల్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్ధార్ పుటం పురుషోత్తం రావు పటేల్,నాయకులు ఇసంపల్లి వెంకన్న పటేల్, కాశెట్టి కుమార్ పటేల్ ఆవుల రామారావు పటేల్,వెంగళ రమేష్,ప్రముఖ మ్యూజిషియన్ సామల వేణు,మహిళా నేతలు కొణతం దీపిక, ఆకుల శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన

**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) ఏప్రిల్ 19 :** నేడుమధ్యాహ్నం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకోనున్న సీఎం కాళేశ్వరం ఆలయ అభివృద్ధి పనుల భూమిపూజ కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం. అనంతరం మేడిగడ్డకు చేరుకోనున్న ముఖ్యమంత్రి మేడిగడ్డ డ్యామ్ సైట్ ను పరిశీలించనున్న సీఎం అక్కడే ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించి మీడియాతో మాట్లాడనున్న సీఎం అక్కడి నుంచి నేరుగా కాటారం మండలం నస్తురపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు చేరుకోనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభ వేదికగా "రైతు భరోసా" రెండో విడత నిధులను విడుదల చేయనున్న సీఎం.

## పోలిశెట్టిపాడు గ్రామం లో ఉచిత మెగా వైద్య శిబిరం...



**ఏ కొండూరు,ఏప్రిల్ 19 (వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం :** ఎ కొండూరు మండలం పోలిశెట్టిపాడు గ్రామంలో ప్రముఖ కార్పొరేట్ వైద్యశాలలు అయిన ఒమేగా అను హాస్పిటల్స్ మరియు ఏపీ మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యుల బృందం పాల్గొని గ్రామస్తులకు వివిధ రకాల ఆరోగ్య సమస్యలపై పరీక్షలు నిర్వహించారు. గుండె సంబంధిత వ్యాధులు కిడ్నీ సమస్యలు ఎముకలు మరియు కీళ్ల నొప్పులు, స్త్రీల ఆరోగ్య సమస్యలు, షుగర్ మరియు బీపీ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించి ప్రత్యేక వైద్య సేవలు అందిచారు.

## గుట్టుచప్పుడు కాకుండా ఇసుక రవాణా

**లక్ష్మీపురంలో కలకలం**



**బూర్గంపాడు మండలం, ఏప్రిల్ 19 (వార్త సంధ్య) :** బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామ ప్రవేశం వద్ద పోలవరం బ్రిడ్జ్ దాటిన వెంటనే మామిడి తోట ఎదురుగా గుర్తు తెలియని వ్యక్తులు ఇసుకను నిల్వ చేసి, రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా బయటకు తరలిస్తున్నారని సమాచారం. స్థానికులు చెబుతున్న ప్రకారం, ఈ కార్యకలాపాలు చాలా రోజులుగా కొనసాగుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో ఇసుక ట్రాక్టర్లు, వాహనాలు తిరుగుతున్నప్పటికీ ఎవరూ అడ్డుకోవడం లేదని విమర్శిస్తున్నారు. "పోలీసులు, రెవెన్యూ అధికారులు ఏమి చేస్తున్నారు?" అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ అక్రమ రవాణా వెనుక ఎవరు ఉన్నారనే విషయంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై పూర్తి వివరాలు త్వరలో వెలుగులోకి వచ్చే అవకాశముంది.

## శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి




**హయత్ నగర్ వార్త సంధ్య ప్రతినిధి,ఏప్రిల్ 19:** గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని కమలనగర్ కాలనీ సాయిగార్డెన్స్ నందు నూతన పెరిక బాలికల వసతి గృహం శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు ,మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మరియు ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## వార్షికోత్సవంలో పాల్గొన్నా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మరియు బి.యన్.రెడ్డి నగర్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



**హయత్ నగర్ వార్త సంధ్య ప్రతినిధి, ఏప్రిల్ 19:** బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయిరాం కాలనీలో మహానైమ్ ఫుల్ గాస్పెల్ చర్చ్ ఆఫ్ గాడ్‌లి చర్చ్ యొక్క 45వ వార్షికోత్సవం సందర్భంగా చర్చ్ పాస్టర్ జాన్ బాబు మరియు జాన్ బోయాని ఆహ్వానం మేరకు గౌరవనీయులు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ లి మరియు లిబి.యన్.రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి విచ్చేయడం జరిగిందిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చర్చిలో ఉన్న సభ్యులందరికీ 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయిరాం కాలనీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంజీవరెడ్డి, ట్రెజరర్ కోటేశ్వరరావు, కన్వీనర్ హరికృష్ణ, మరియు పార్టీ వనస్థలిపురం డివిజన్ మాజీ అధ్యక్షులు నూతి శ్రీనివాస్, సీదార్ల జాన్ ,డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు సుధీర్, చిన్న యాదవ్, కౌశిక్, శబరి నాథ్, దిలీప్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్, మనోజ్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## పెరిక బాలికల వసతి గృహం శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొన్న -- కొప్పుల నర్సింహ్మ రెడ్డి



**హయత్ నగర్ వార్త సంధ్య ప్రతినిధి, ఏప్రిల్ 19:** ఎల్.బి నగర్ నియోజకవర్గంలోని కొత్తపేటలో ప్రైవేటు కన్వెన్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర పెరిక సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో బాలికల వసతి గృహం శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, తెలంగాణ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ ఫ్లో లీడర్, అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ,ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తో పాటు కలిసి మాజీ జి.హెచ్.ఎం.సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ.. ఎల్బీనగర్ నియోజకవర్గం, మన్సూరాబాద్ డివిజన్ సరస్వతి నగర్ కాలనీలో ఉన్న సంక్షేమ సంఘ స్థలంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించుకొని అనంతరం శిలాఫలకం ప్రారంభోత్సవ నీ కొత్తపేటలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసుకొని ఘనంగా ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించిన పరిక సంక్షేమ సంఘ సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఈ కార్యక్రమంలో నన్ను పాలుపంచుకునేందుకు ఆహ్వానించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెరిక సంక్షేమ సంఘ రాష్ట్ర నాయకులు భాస్కర్, విజయకుమార్, పెరిక సంఘం రాష్ట్ర నాయకులు మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి మృతి ఘటనపై ఉద్రిక్త న్యాయం కోరుతున్న కుటుంబం



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 19 (వార్త సంధ్య) :** మణుగూరు మండలంలో విద్యార్థి నక్క హర్షవర్ధన్ మృతి ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. హర్షవర్ధన్ తల్లిదండ్రులు, బంధువులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన నేపథ్యంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కన్వీనర్ మాదాసి అఖిల్ మాట్లాడుతూ, విద్యార్థి మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని, కానీ స్కూల్ యాజమాన్యం స్పందించకపోవడం ఆందోళనకరమని అన్నారు. శ్రీ విజ్ఞాన స్కూల్ డైరెక్టర్ సాంబశివరావు అజ్ఞాతంలోకి వెళ్లడం కూడా అనుమానాలకు తావిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. విద్యార్థి మృతికి గల అసలు కారణాలను తక్షణమే వెల్లడించాలని, కుటుంబానికి న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. అధికారులు వెంటనే స్పందించకపోతే స్కూల్ ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఎస్ఎఫ్ఐ హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నీరజ్, మనోజ్, తేజహర్షతో పాటు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 'ఆపరేషన్ సేఫ్ స్కూల్'... సజ్జనార్ ఆధ్వర్యంలో 558 దుకాణాలపై దాడులు

**పాఠశాలల సమీపంలో పొగాకు, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోలీసుల స్పెషల్ డ్రైవ్**

**5 వేల మంది సిబ్బందితో ఏకకాలంలో సోదాలు**

**క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్ సజ్జనర్**




విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును చిదిమేస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అంతమొందించడమే లక్ష్యంగా హైదరాబాద్ సిటీ పోలీస్ విభాగం శనివారం నగరవ్యాప్తంగా 'ఆపరేషన్ సేఫ్ స్కూల్' పేరుతో భారీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. విద్యాసంస్థల పరిసరాలను వ్యసనరహితంగా తీర్చిదిద్ది, చిన్నారులు పెడదోవ పట్టకుండా చూడాలనే సంకల్పంతో ఈ ప్రత్యేక సోదాలు చేపట్టింది.శాస్త్రీయ అధ్యయనాల ప్రకారం, పొగాకులోని నికోటిన్‌కు అలవాటుపడటమనేది మాదకద్రవ్యాల ఊబిలోకి వెళ్లేందుకు మొదటి మెట్టుగా మారుతోంది. విద్యాసంస్థల సమీపంలో లభించే పొగాకు ఉత్పత్తుల వల్ల విద్యార్థులు క్రమంగా ఆల్కహాల్, డ్రగ్స్ వంటి వ్యసనాలకు బానిసలయ్యే ప్రమాదం ఉంది. ఈ అలవాట్లు చివరకు వారిని చిన్నపాటి నేరాల నుంచి తీవ్రమైన నేరాల వైపు పురికొల్పి, వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేస్తున్నాయి. ఈ విషవలయాన్ని ప్రాథమిక దశలోనే తుంచివేసేందుకు పోలీసులు ఈ కఠిన చర్యలకు ఉపక్రమించారు.సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం (సీవోటీపీఏ) 2003 సెక్షన్ 6(బీ) ప్రకారం విద్యాసంస్థలకు 100 గజాల లోపు పొగాకు విక్రయాలు పూర్తిగా నిషిద్ధం. అలాగే, మైనర్లకు పొగాకు ఉత్పత్తులను విక్రయించడం జువైనల్ జస్టిస్ యాక్ట్ సెక్షన్ 77 ప్రకారం శిక్షార్హమైన నేరం. ఈ చట్టాల అమలును పక్కాగా పర్యవేక్షిస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాలపై పోలీసులు ఏకకాలంలో దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు.హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ నేతృత్వంలో శనివారం సుమారు 5 వేలమంది సిబ్బంది విద్యాసంస్థల సమీపంలో పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న 558 దుకాణాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఈ డ్రైవ్ లో టాస్క్‌ఫోర్స్, స్పెషల్ టీమ్స్, హెచ్‌న్యూ, రిజర్వ్, లా అండ్ ఆర్డర్ పోలీసులు పాల్గొన్నారు. సీపీ సజ్జనర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి ఆపరేషన్‌ను పర్యవేక్షించారు.చిరాగ్ అలీ లేన్, రెడ్ హిల్స్, మెహదీపట్నం, మల్లెపల్లి ప్రియా టాకీస్ జంక్షన్, గోశామహల్ వంటి రద్దీ ప్రాంతాల్లోని విద్యాసంస్థల సమీపంలో ఉన్న దుకాణాలను ఆయన స్వయంగా తనిఖీ చేశారు. నిబంధనలు అతిక్రమించి విద్యాసంస్థల సమీపంలో సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న నిర్వాహకులపై చట్టప్రకారం కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.గోషామహల్‌లోని ఎంజే బ్రిడ్జి వద్ద సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ, మైనర్లకు పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తూ వారి భవిష్యత్తుతో ఆడుకునే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అందిన ఫిర్యాదుల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో చేపట్టిన డెకాయ్ ఆపరేషన్‌లో పలు దుకాణదారులు నిబంధనలను బేఖాతరు చేస్తూ చిన్నపిల్లలకు పొగాకు ఉత్పత్తులను అమ్ముతున్నట్లు ఆధారాలతో సహా తేలిందని వివరించారు.ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల సమీపంలో ఇలాంటి విక్రయాలకు పాల్పడే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ తరహా నేరాలు పునరావృతం కాకుండా క్షేత్రస్థాయిలో నిరంతర నిఘా ఉంచేందుకు వీలుగా 'హెచ్‌న్యూ' విభాగంలో ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ముప్పును అరికట్టడం కేవలం పోలీసుల బాధ్యతే కాదని, విద్యాసంస్థల యాజమాన్యాలు, తల్లిదండ్రులు సైతం సామాజిక బాధ్యతగా స్పందించాలని కోరారు.విద్యాసంస్థల పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించాలని సూచించారు. పిల్లల ప్రవర్తన, వారి స్నేహితులు, పాఠశాల ముగిసిన తర్వాత వారి కదలికలపై తల్లిదండ్రులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. విద్యాసంస్థల సమీపంలో ఎవరైనా చట్టవిరుద్ధంగా పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్నట్లు గమనిస్తే వెంటనే డయల్ 100 లేదా హెచ్‌న్యూ ఫోన్ నంబర్ 87126 61601కు సమాచారం అందించాలని సూచించారు.

# కల్యాణ్ బాబు ఆరోగ్యం నిలకడగా ఉంది

**సోదరుడి ఆరోగ్య పరిస్థితిపై చిరంజీవి అప్ డేట్**

**గత శుక్రవారం తీవ్ర అస్వస్థతకు గురైన పవన్ కల్యాణ్**

**శనివారం సాయంత్రం హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రిలో శస్త్రచికిత్స**

**పవన్ కోలుకుంటున్నాడంటూ చిరంజీవి ట్వీట్**

**ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వెల్లడి**



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై ఆయన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురైన పవన్ కల్యాణ్‌కు వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తన సోదరుడి ఆరోగ్యంపై చిరంజీవి సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు."కల్యాణ్ బాబుకు వైద్య ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. ప్రస్తుతం ఆయన క్షేమంగా, నిలకడగా ఉన్నారు. వేగంగా కోలుకుంటున్నారు. ఆందోళన చెందాల్సిన అవసరం ఏమీ లేదు" అని చిరంజీవి తన పోస్టులో పేర్కొన్నారు. పవన్ తిరిగి సాధారణ కార్యకలాపాల్లోకి రావడానికి సుమారు వారం రోజులు పట్టవచ్చని వైద్యులు సూచించినట్లు తెలిపారు.పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ప్రార్థనలు చేసిన అభిమానులు, శ్రేయోభిలాషులందరికీ చిరంజీవి ధన్యవాదాలు తెలియజేశారు. ఆయనకు సంపూర్ణ శక్తి, సాంత్వన చేకూరాలని మనమందరం ఆకాంక్షిద్దామని పిలుపునిచ్చారు.

# చంద్రబాబు బర్త్ డే సీడీపీ విడుదల చేసిన నారా లోకేష్


**చంద్రబాబు 76వ పుట్టినరోజు సందర్భంగా సీడీపీ విడుదల**

**సోషల్ మీడియా ద్వారా ఆవిష్కరించిన మంత్రి నారా లోకేష్**

**టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో లోకేష్ తొలి సందడి**

**పార్టీలో రెండో స్థానానికి లోకేష్ ప్రమోషన్ పై విశ్లేషకుల ఆసక్తి**

**పాలనపై చంద్రబాబు దృష్టి పెట్టేందుకే పార్టీలో ఈ మార్పులని అంచనా**




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు 76వ పుట్టినరోజు (ఏప్రిల్ 20) సందర్భంగా ఆయన తనయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఒక కామన్ డిస్‌ప్లే పిక్చర్ (సీడీపీ)ని విడుదల చేశారు. టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితుడైన తర్వాత లోకేష్ ఈ సీడీపీని ఆవిష్కరించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది."మన నాయకుడు ఎన్‌సీబీఎన్ గారి పుట్టినరోజు గౌరవార్థం ఈ సీడీపీని అధికారికంగా విడుదల చేయడం గర్వంగా ఉంది" అని లోకేష్ తన సోషల్ మీడియా ఖాతాలో పేర్కొన్నారు. ఎజదిచీంఱతీదీఱతీష్ట్రఝఎజణూ అనే హ్యాష్‌ట్యాగ్‌ను కూడా జత చేశారు. ఈ సీడీపీ విడుదలతో టీడీపీ శ్రేణులు, అభిమానులు సోషల్ మీడియాలో తమ ప్రొఫైల్ చిత్రాలను మార్చుకుంటూ చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.ఇటీవలే తెలుగుదేశం పార్టీలో నారా లోకేష్ కు కీలక పదోన్నతి లభించిన విషయం తెలిసిందే. పార్టీ చరిత్రలోనే తొలిసారిగా 'జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్' అనే పదవిని సృష్టించి, ఆ బాధ్యతలను లోకేష్ కు అప్పగించారు. ఈ నియామకంతో పార్టీలో లోకేష్ రెండో అత్యంత శక్తివంతమైన నేతగా, కార్యాచరణ అధిపతిగా మారారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ముఖ్యమంత్రిగా చంద్రబాబు పాలనాపరమైన అంశాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించేందుకు వీలుగా, పార్టీ వ్యవహారాలను నడిపించే బాధ్యతను లోకేష్ కు అప్పగించినట్లు తెలుస్తోంది. 2029 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే వ్యూహంలో ఇది కీలక అడుగుగా పలువురు చూస్తున్నారు. ప్రస్తుతం లోకేష్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఒకవైపు మంత్రిగా, మరోవైపు పార్టీలో కీలక బాధ్యతలు చేపట్టిన లోకేష్... తన తండ్రి పుట్టినరోజు సందర్భంగా సీడీపీని విడుదల చేయడంతో టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది.

# తిరుపతిలో ప్రేమ విఫలమై విద్యార్థి ఆత్మహత్య

**ప్రేమించిన యువతికి పెళ్లి కావడంతో తీవ్ర మనస్తాపం**

**ఆత్మహత్యకు ముందు కుటుంబానికి చివరి మెసేజ్**

**ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో విషాదం చోటుచేసుకుంది. ప్రేమించిన యువతికి మరొకరితో వివాహం జరగడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ యువ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటరమణ లేఅవుట్‌లో ఈ ఘటన జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిత్తూరు జిల్లా గంగవరం మండలం వేములపల్లి గ్రామానికి చెందిన జె. మహేంద్ర (20) తిరుపతిలోని ఓ ప్రైవేట్ కళాశాలలో బీకాం కంప్యూటర్స్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. నగరంలోని వెంకటరమణ లేఅవుట్‌లో స్నేహితులతో కలిసి అద్దె గదిలో నివసిస్తున్నాడు. గత కొంతకాలంగా తాను ప్రేమించిన యువతికి వారం క్రితం వేరే వ్యక్తితో వివాహం జరగడంతో మహేంద్ర తీవ్ర మనస్థాపానికి లోనయ్యాడు.ఈ క్రమంలో తన బాబాయ్‌కి, సోదరికి మొబైల్‌లో మెసేజ్‌లు పంపాడు. 'నన్ను క్షమించండి.. అమ్మంటే నాకు చాలా ఇష్టం. ఆమెను బాగా చూసుకోండి' అని ఆ సందేశంలో పేర్కొన్నాడు. ఆ తర్వాత తన గదిలోని ఫ్యాన్‌కు ఉరివేసుకుని ప్రాణాలు విడిచాడు. ఉదయం స్నేహితులు గమనించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న తిరుపతి వెస్ట్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రుయా ఆస్పత్రికి తరలించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

# బాపట్ల వద్ద రైలులో భారీ దోపిడీ.. 11 తులాల బంగారం అపహరణ

**బెంగళూరు-నరసాపురం స్పెషల్ ఎక్స్‌ప్రెస్‌లో భారీ దోపిడీ**

**బాపట్ల సమీపంలో అర్ధరాత్రి నాలుగు కోచ్‌లలో చోరీ**

**ప్రయాణికుల నుంచి 11 తులాల బంగారం అపహరణ**

**అప్పికట్ల వద్ద రైలు ఆపి పరారైన దుండగులు**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన రైల్వే పోలీసులు**



ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి రైలు దోపిడీ కలకలం రేపింది. బాపట్ల జిల్లాలో బెంగళూరు-నరసాపురం స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలు (07154)లో శనివారం అర్ధరాత్రి దుండగులు బీభత్సం సృష్టించారు. ప్రయాణికులను బెదిరించి సుమారు 11 తులాల బంగారు ఆభరణాలను దోచుకెళ్లారు. ఈ ఘటనతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.వివరాల్లోకి వెళితే.. బెంగళూరు నుంచి నరసాపురం వెళ్తున్న రైలు బాపట్ల-అప్పికట్ల మధ్య ప్రయాణిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. గుర్తు తెలియని దుండగులు నాలుగు స్లీపర్ కోచ్‌లను (ఎస్7, ఎస్11, ఎస్12, ఎస్13) లక్ష్యంగా చేసుకున్నారు. నిద్రలో ఉన్న ప్రయాణికులను నిద్రలేపి, కత్తులతో బెదిరించి వారి వద్దనున్న బంగారాన్ని లాక్కున్నట్లు తెలుస్తోంది.దోపిడీ అనంతరం, దుండగులు అప్పికట్ల వద్ద రైలును ఆపి, దూకి పరారయ్యారు. బాధితులు వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. వారి ఫిర్యాదు మేరకు విజయవాడ రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించినట్లు సమాచారం. పాత నేరస్థుల జాబితాను పరిశీలిస్తూ, నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# హైదరాబాద్‌లోని నాచారం పారిశ్రామికవాడలో భారీ అగ్నిప్రమాదం

**నాచారం నుంచి చిలుకానగర్ వెళ్లే దారిలో అగ్నిప్రమాదం**

**గోదాములో భారీగా ఎగిసిన మంటలు**

**మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది**



హైదరాబాద్‌లోని నాచారం పారిశ్రామిక వాడలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. నాచారం నుంచి చిలుకానగర్ వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఒక కాటన్ మిల్లు గిడ్డంగిలో ఈ ప్రమాదం జరిగింది. భారీ మంటలు ఎగిసిపడటంతో గోదాములో నిల్వ ఉన్న సరుకు పూర్తిగా దగ్ధమైంది. మంటలు పక్కనే ఉన్న మ్యాట్రెస్ కంపెనీకి కూడా వ్యాపించాయి.స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బంది సమాచారం అందించారు. ప్రమాదస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తోంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ అగ్నిప్రమాదం కారణంగా నాచారం నుంచి చిలుకానగర్ వెళ్లే రహదారిని మూసివేశారు.

# హైదరాబాద్ వాసులకు శుభవార్త.. ఎంఎంటీఎస్‌లో అందరికీ ఉచిత ప్రయాణం!

**జూన్ 2 నుంచి పథకం అమలుకు ప్రభుత్వ సన్నాహాలు**

**ఏటా రూ.10 కోట్లు చెల్లించేందుకు సిద్ధమైన రాష్ట్ర సర్కార్**

**తొలుత ఏడాది పాటు ప్రయోగాత్మకంగా అమలు**



హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ రద్దీ, కాలుష్య సమస్యలను తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజారవాణాను ప్రోత్సహించే లక్ష్యంతో, ఎంఎంటీఎస్ రైళ్లలో మహిళలు, పురుషులు అనే తేడా లేకుండా అందరికీ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని యోచిస్తోంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2 నుంచి ఈ పథకాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ ప్రతిపాదనకు పచ్చజెండా ఊపారు.ఈ పథకం అమలుపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు ఇటీవల దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవతో సమావేశమయ్యారు. ఏడాది పాటు ప్రయోగాత్మకంగా దీన్ని అమలు చేసి, ఫలితాలను బట్టి కొనసాగింపుపై నిర్ణయం తీసుకుంటారు. ప్రస్తుతం ఎంఎంటీఎస్ ద్వారా రైల్వేకు ఏటా రూ.10 కోట్ల ఆదాయం వస్తుండగా, ఆ మొత్తాన్ని తాము చెల్లిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, దక్షిణ మధ్య రైల్వే జీఎంకు లేఖ రాశారు.రాష్ట్ర ప్రభుత్వ లేఖపై దక్షిణ మధ్య రైల్వే సానుకూలంగా స్పందించింది. ఉచిత ప్రయాణ పథకానికి సంబంధించి ముసాయిదా ఒప్పందం (ఎంవోయూ) పంపాలని కోరింది. దాన్ని పరిశీలించి రైల్వే బోర్డు అనుమతి తీసుకుంటామని తెలిపింది. అయితే, ఇదే సమయంలో ఎంఎంటీఎస్ రెండో దశకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తమకు చెల్లించాల్సిన రూ.491.45 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని రైల్వే శాఖ కోరింది. రద్దీ వేళల్లో ట్రిప్పులు పెంచాలని, స్టేషన్లలో సౌకర్యాలు మెరుగుపరచాలని ప్రభుత్వం చేసిన విజ్ఞప్తులపై రైల్వే బోర్డు నిబంధనల ప్రకారం నడుచుకుంటామని బదులిచ్చింది.ప్రస్తుతం నగరంలో 80 నుంచి 88 ఎంఎంటీఎస్ రైళ్లు మాత్రమే నడుస్తుండగా, రోజుకు సుమారు 40 వేల మంది ప్రయాణిస్తున్నారు. సమయపాలన లోపించడం, ట్రిప్పుల సంఖ్య తక్కువగా ఉండటంతో ఆదరణ తగ్గింది. ఉచిత ప్రయాణ పథకం అమలైతే ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# కోర్టు ధిక్కరణ కేసులో ఆర్డీవోకు జైలు శిక్ష

**రాజేంద్రనగర్ ఆర్డీవో కొప్పుల వెంకటరెడ్డికి నెల రోజుల జైలు శిక్ష, 2వేల జరిమానా విధించిన న్యాయస్థానం**

**భూవివాదంలో కోర్టు ఉత్తర్వులు పాటించకపోవడమే కారణం**

**అప్పీలు కోసం తీర్పు అమలును రెండు వారాలు నిలిపివేత**


కోర్టు ధిక్కరణ కేసులో రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఆర్డీవో కొప్పుల వెంకట్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టు నెల రోజుల జైలుశిక్ష, రూ.2వేల జరిమానా విధించింది. అప్పీలు చేసుకునేందుకు వీలుగా తీర్పు అమలును రెండు వారాల పాటు నిలిపివేస్తున్నట్లు న్యాయస్థానం స్పష్టం చేసింది. జరిమానా చెల్లించని పక్షంలో మరో రెండు వారాలు అదనంగా జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది.ఉమ్మడి రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్‌లోని 74.97 ఎకరాల భూమిపై వివాదం నడుస్తోంది. ఈ భూమికి సంబంధించి గతంలో ఇచ్చిన ఆదేశాలను ఆర్డీవో వెంకట్‌రెడ్డి నిర్దిష్ట గడువులోగా అమలు చేయలేదు. దీనిపై భూమి యజమాని నవాబ్ మహ్మద్ యూసుఫుద్దీన్ ఖాన్ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి, కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగానే ధిక్కరించారని నిర్ధారించారు. ఈ నేపథ్యంలో ఆర్డీవో వెంకట్‌రెడ్డికి శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

# ఇలా అయితే అనారోగ్యం వచ్చినట్టే



వేసవి కాలం వచ్చిందంటే చాలు అందరికీ ముందుగా గుర్తొచ్చేది పండ్ల రాజు మామిడి పండు. ఆ రుచికి, సువాసనకు ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే. అయితే మామిడి పండ్లను ఆస్వాదించే క్రమంలో మనం చేసే కొన్ని చిన్న చిన్న పొరపాట్లు మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. చాలామంది మామిడి పండు తిన్న వెంటనే దాహంగా అనిపించి నీళ్లు తాగుతుంటారు. ఇది చూడటానికి సాధారణ విషయంగా అనిపించినప్పటికీ, శరీరంలోని జీర్ణవ్యవస్థను ఇది తీవ్రంగా ఇబ్బంది పెడుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేవలం రుచి కోసం పండును ఆస్వాదించడమే కాదు, దానిని ఎలా తినాలో కూడా తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. మామిడి పండ్లలో చక్కెర శాతం, పీచు పదార్థం అంటే ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. ఇవి మన శరీరంలో జీర్ణం కావడానికి కొంత సమయం పడుతుంది. మనం పండు తిన్న వెంటనే నీళ్లు తాగడం వల్ల పొట్టలోని జీర్ణరసాలు పలుచబడిపోతాయి. దీనివల్ల మామిడి పండులోని పోషకాలను శరీరం గ్రహించే వేగం మందగిస్తుంది. ఫలితంగా జీర్ణ ప్రక్రియ ఆలస్యమై ఆహారం పొట్టలో అలాగే ఉండిపోయి గ్యాస్ లేదా అసౌకర్యానికి దారితీస్తుంది. అందుకే మామిడి పండు తిన్న తర్వాత కనీసం అరగంట పాటు నీటిని ముట్టుకోకపోవడమే శ్రేయస్కరం. మామిడి పండు తిన్న వెంటనే నీళ్లు తాగడం వల్ల కలిగే ప్రధాన ఇబ్బందుల్లో కడుపు నొప్పి ఇంకా విరేచనాలు ముఖ్యమైనవి. నీరు జీర్ణ ఎంజైమ్‌ల పనితీరును అడ్డుకోవడం వల్ల ఆహారం సరిగ్గా జీర్ణం కాక పొట్టలో గందరగోళం మొదలవుతుంది. ఇది వికారం లేదా కడుపులో ఉబ్బరం వంటి సమస్యలకు దారితీస్తుంది. ముఖ్యంగా సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారిలో ఈ ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది. మామిడి పండులోని ఫ్రక్టోజ్ (సహజ చక్కెర) నీటితో కలిసినప్పుడు బ్యాక్టీరియా చర్య వేగవంతమై ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం కూడా ఉంది. ఆరోగ్యంగా ఉండాలంటే మామిడి పండు తిన్న తర్వాత కనీసం ముప్పై నుండి నలభై నిమిషాల వరకు వేచి ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ సమయంలో జీర్ణక్రియ సక్రమంగా జరిగి పండులోని విటమిన్లు ఇంకా ఖనిజాలు రక్తంలో కలుస్తాయి. ఆ తర్వాత నీళ్లు తాగడం వల్ల ఎటువంటి ఇబ్బంది ఉండదు. అలాగే మామిడి పండ్లను రాత్రి పూట కంటే ఉదయం లేదా మధ్యాహ్నం సమయంలో తీసుకోవడం వల్ల అవి మెరుగ్గా జీర్ణమవుతాయి. పండు తినే ముందు దానిని గంట పాటు నీటిలో నానబెట్టడం వల్ల అందులోని వేడి తగ్గి చర్మానికి ఎటువంటి అలర్జీలు రాకుండా ఉంటాయి. ప్రకృతి ప్రసాదించిన ఈ అద్భుతమైన పండును ఆస్వాదించేటప్పుడు ఈ చిన్న జాగ్రత్తలు పాటించడం వల్ల మనం ఆరోగ్యంగా ఉండవచ్చు. ఆహారపు అలవాట్లలో క్రమశిక్షణే మనల్ని దీర్ఘకాలిక రోగాల నుండి కాపాడుతుంది. మామిడి పండు తిన్న వెంటనే నీళ్లు తాగే అలవాటు మీకు ఉంటే వెంటనే దానిని మార్చుకోండి. రుచితో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యం కాబట్టి నియమాలను పాటిస్తూ ఈ వేసవిని ఆనందంగా గడపండి. మన శరీరానికి ఏది అవసరమో.. ఎప్పుడు అవసరమో గుర్తించి మెలగడమే అసలైన విజ్ఞత.

# వెయిట్‌లాస్‌కు మ్యాజిక్ ఫార్ములా?



అతిగా వ్యాయామం చేయకుండానే బరువును అదుపులో ఉంచుకునే అద్భుత ఫార్ములా '30-30-30'. ఉదయం నిద్రలేచిన అరగంటలో ప్రోటీన్ తీసుకోవడం, ఆపై 30 నిమిషాల వ్యాయామంతో జీవక్రియను వేగవంతం చేసే ఈ సింపుల్ టెక్నిక్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. నేటి ఆధునిక జీవనశైలిలో అధిక బరువు అనేది చాలా మందిని వేధిస్తున్న ప్రధాన సమస్య. బరువు తగ్గాలనే ఆత్రుతతో చాలా మంది క్రాష్ డైట్లు పాటించడం, అతిగా వ్యాయామాలు చేయడం లేదా సర్జరీల వైపు మొగ్గు చూపడం వంటివి చేస్తుంటారు. అయితే ఇటువంటి పద్ధతులు శరీరానికి మేలు చేయడం కంటే అనారోగ్య సమస్యలనే ఎక్కువగా తెచ్చిపెడతాయి. బరువు తగ్గడం అనేది ఒక నిరంతర ప్రక్రియ అని గుర్తించాలి. దీని కోసం ఎటువంటి ఇబ్బంది లేకుండా, ఆరోగ్యకరమైన పద్ధతిలో పనిచేసే '30-30-30' రూల్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ పద్ధతి ప్రధానంగా మూడు అంశాల చుట్టూ తిరుగుతుంది. ఇది సరళంగా ఉన్నప్పటికీ జీవక్రియపై అద్భుతమైన ప్రభావం చూపుతుంది. ఈ నియమం ప్రకారం.. ఉదయం నిద్రలేచిన 30 నిమిషాల లోపు 30 గ్రాముల ప్రోటీన్ తీసుకోవాలి. ఆ తర్వాత 30 నిమిషాల పాటు తక్కువ తీవ్రత కలిగిన వ్యాయామాలు చేయాలి. చివరగా మనం తీసుకునే ఆహారంలో 30 శాతం క్యాలరీలు తగ్గించాలి. ఈ పద్ధతి కేవలం కొవ్వును కరిగించడమే కాకుండా రోజంతా ఆకలిని నియంత్రించడంలో అద్భుతంగా సాయపడుతుంది. శరీరాన్ని హింసించకుండానే క్రమపద్ధతిలో బరువు తగ్గడానికి ఇది ఒక గొప్ప మార్గం. ఉదయం నిద్రలేచిన వెంటనే 30 గ్రాముల ప్రోటీన్ తీసుకోవడం వల్ల శరీర జీవక్రియ వేగవంతం అవుతుంది. పాలు, కోడిగుడ్లు, పప్పుధాన్యాలు, మొలకలు లేదా మాంసాహారం వంటి వాటిని అల్పాహారంలో భాగం చేసుకోవాలి. ప్రోటీన్లు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకుంటే కడుపు నిండుగా అనిపించి ఎక్కువ సమయం ఆకలి వేయదు. దీనివల్ల మధ్యలో అనవసరమైన స్నాక్స్ తినాలనే కోరిక తగ్గుతుంది. అల్పాహారం తీసుకున్న తర్వాత 30 నిమిషాల పాటు నడక, జాగింగ్ లేదా ఈత వంటి తక్కువ తీవ్రత కలిగిన వ్యాయామాలు చేయాలి. దీనివల్ల శరీరంలో పేరుకుపోయిన అదనపు కొవ్వు కరగడం మొదలవుతుంది. కండరాలు బలంగా తయారై శరీరం దృఢంగా మారుతుంది. బరువు తగ్గడంలో క్యాలరీల పాత్ర చాలా కీలకం. మనం ఖర్చు చేసే శక్తి కంటే ఎక్కువ క్యాలరీలు తీసుకోవడం వల్ల అవి శరీరంలో కొవ్వుగా మారిపోతాయి. అందుకే రోజువారీ క్యాలరీల ఆహారంలో 30 శాతం తగ్గించి తీసుకోవాలి. దీనివల్ల శరీరం తన అవసరాల కోసం పేరుకుపోయిన పాత కొవ్వును ఇంధనంగా వాడుకుంటుంది. ఈ రూల్ పాటించడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. ఇది డయాబెటిస్ ముప్పును కూడా తగ్గిస్తుంది. ఎటువంటి ఒత్తిడి లేకుండా స్థిరంగా బరువు తగ్గాలనుకునే వారికి ఈ విధానం ఒక సంజీవనిలా పనిచేస్తుంది. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, క్రమం తప్పని వ్యాయామం కలిస్తేనే ఆశించిన ఫలితాలు వస్తాయి. ఈ 30-30-30 రూల్ మనల్ని క్రమశిక్షణతో ఉంచడమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలికి పునాది వేస్తుంది. కఠినమైన డైట్లు లేకపోయినా ఫలితం నెమ్మదిగా మొదలై దీర్ఘకాలంలో స్థిరంగా ఉంటుంది. బరువు తగ్గడమే లక్ష్యంగా పెట్టుకున్న వారు ఈ చిన్న మార్పును తమ దినచర్యలో భాగం చేసుకోవడం వల్ల అద్భుతమైన మార్పును చూడవచ్చు. ఆరోగ్యమే మహాభాగ్యం అని గుర్తించి సరైన పద్ధతిలో అడుగులు వేయండి. మన శరీరాన్ని మనం గౌరవిస్తూ సంరక్షించుకోవడం కంటే మించిన సంతోషం మరొకటి ఉండదు.

# రాత్రి భోజనంలో ఏది తీసుకుంటే ఆరోగ్యానికి మేలు చేస్తుంది?



నేటి కాలంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. తరచుగా మనం చేసే కొన్ని పొరపాట్లు కారణంగా లేనిపోని చిక్కుల్లో పడుతుంటాం. అవి కొన్ని ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. ముఖ్యగా రాత్రివేళల్లో భోజనంలో అన్నం, చపాతీలలో ఏది తీసుకుంటే ఆరోగ్యానికి ఎక్కువ మేలు చేస్తుందో చాలా మందికి సరైన అవగాహన ఉండదు. నేటి కాలంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. తరచుగా మనం చేసే కొన్ని పొరపాట్లు కారణంగా లేనిపోని చిక్కుల్లో పడుతుంటాం. అవి కొన్ని ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. ముఖ్యగా రాత్రివేళల్లో భోజనంలో అన్నం, చపాతీలలో ఏది తీసుకుంటే ఆరోగ్యానికి ఎక్కువ మేలు చేస్తుందో చాలా మందికి సరైన అవగాహన ఉండదు. చాలా కుటుంబాల్లో చపాతీ, అన్నం లేకుండా భోజనం సంపూర్ణం కాదు. చపాతీ, అన్నం తినేంత వరకు అది భోజనంలా అనిపించదు. కొందరు చపాతీని ఆరోగ్యకరమైనదిగా భావిస్తే, మరికొందరు అన్నం తేలికైనదని, సులభంగా జీర్ణమవుతుందని అనుకుంటారు. ఈ రెండు ఆహారాలలో ఏది సులభంగా జీర్ణమవుతుంది? దేనికి ఎక్కువ సమయం పడుతుంది అనే ప్రశ్న చాలా మందిలో తలెత్తుతుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం అన్నం జీర్ణం కావడానికి తక్కువ సమయం పడుతుంది. కానీ చపాతీ తినడం కూడా మంచిదే. నిపుణుల అభిప్రాయం ప్రకారం అన్నం జీర్ణం కావడానికి సాధారణంగా 1 నుండి 2 గంటల సమయం పడుతుంది. అన్నంలో అధిక మొత్తంలో పీచుపదార్థం ఉంటుంది. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. అన్నం శరీరంలోకి ప్రవేశించినప్పుడు త్వరగా గ్లూకోజ్‌గా మారుతుంది. అందుకే అనారోగ్యంతో లేదా బలహీనంగా ఉన్నవారికి తరచుగా అన్నం తినమని సలహా ఇస్తారు. ఇది కడుపును తేలికగా ఉంచి, తక్షణ శక్తిని అందిస్తుంది. తెల్ల బియ్యం కంటే బ్రౌన్ రైస్‌లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణం కావడానికి కొంత సమయం పడుతుంది. జీర్ణక్రియకు తెల్ల బియ్యం కంటే బ్రౌన్ రైస్ మంచిది. మరింత ప్రయోజనకరమైనది. కాబట్టి రాత్రి పూట చపాతీ బదులు బ్రౌన్ రైస్ తినడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చు. చపాతీ పగటి వేళల్లో తీసుకుంటే మంచిది.

# పండుతోపాటు గింజలను కూడా తినేస్తున్నారా?

వేసవి కాలం రాగానే అందరికీ ముందుగా గుర్తొచ్చే పండు పుచ్చకాయ. శరీరానికి కావాల్సిన నీటిని అందిస్తూ, ఉష్ణతాపం నుండి ఉపశమనం కలిగించే ఈ రసవంతమైన పండును సామాన్యుల నుండి సెలబ్రిటీల వరకు ప్రతి ఒక్కరూ ఇష్టపడతారు. అయితే వేసవిలో పుచ్చకాయ తింటున్నప్పుడు గింజలను పారేస్తున్నారా? అయితే మీరు ఒక గొప్ప పోషకాహారాన్ని వృథా చేస్తున్నట్లే. పుచ్చకాయ తినేటప్పుడు చాలామంది గింజలను వేరు చేసి పారేస్తుంటారు. పోషకాల నిధి.. డైటీషియన్ రంజనా సింగ్ ప్రకారం, పుచ్చకాయ గింజల్లో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, మెగ్నీషియం, ఐరన్ జింక్ వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందించడమే కాకుండా, కండరాల బలోపేతానికి రోగనిరోధక శక్తిని పెంచడానికి ఎంతో తోడ్పడతాయి. అయితే ఈ పోషకాలను శరీరం సరిగ్గా గ్రహించాలంటే గింజలను నమిలి తినడం చాలా ముఖ్యం. గింజలను నమలకుండా నేరుగా మింగేయడం వల్ల వాటిలోని పూర్తి ప్రయోజనాలను మనం పొందలేము. అంతేకాకుండా, వీటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరిచి మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేస్తుంది. ఎలా తీసుకోవాలి? నిపుణుల సూచనలు పుచ్చకాయ గింజలను నేరుగా పండుతో పాటు నమిలి తినవచ్చు లేదా వాటిని సేకరించి ఎండబెట్టి, దోరగా వేయించుకుని చిరుతిండిగా కూడా తీసుకోవచ్చు. వేయించిన గింజలు రుచిగా ఉండటమే కాకుండా సులభంగా జీర్ణమవుతాయి. అయితే ఏ వస్తువైనా మితంగా తీసుకుంటేనే ఆరోగ్యం. పుచ్చకాయ గింజలను కూడా మోతాదుకు మించి తీసుకోకూడదు. సాధారణ ఆరోగ్యవంతులకు ఇవి ఎంతో మేలు చేసినప్పటికీ, వీటిని తీసుకునేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించడం అవసరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎవరు జాగ్రత్తగా ఉండాలి? పుచ్చకాయ గింజలు సురక్షితమైనవే అయినప్పటికీ, జీర్ణ సంబంధిత సమస్యలు అంటే గ్యాస్, ఎసిడిటీ లేదా అజీర్తితో బాధపడేవారు వీటిని అధికంగా తీసుకోకూడదు. గింజలు కడుపులో భారంగా అనిపించేలా చేసే అవకాశం ఉంది. చిన్న పిల్లలు వృద్ధులు వీటిని నమలకుండా మింగడం వల్ల జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. అలాగే కిడ్నీలో రాళ్లు లేదా మినరల్స్ అసమతుల్యత ఉన్నవారు తమ ఆహారంలో వీటిని చేర్చుకునే ముందు ఖచ్చితంగా వైద్యుడిని సంప్రదించాలి. ఈ చిన్న జాగ్రత్తలు పాటిస్తూ పుచ్చకాయ గింజలను మీ ఆహారంలో భాగం చేసుకుంటే, వేసవిలో ఆరోగ్యంగా ఉండటమే కాకుండా శరీరానికి అవసరమైన ఖనిజాలను సహజంగానే పొందవచ్చు.




# రష్యా చమురుపై అమెరికా యూటర్న్

**మరో నెల రోజుల పాటు ఆంక్షలు పొడగింపు**

**రష్యా చమురుపై అమెరికా కీలక నిర్ణయం**

**మరో నెల రోజుల పాటు ఆంక్షల సడలింపు**

**పొడిగిస్తూ ప్రకటన**



ప్రపంచ ఇంధన మార్కెట్లలో కొనసాగుతున్న అస్థిరత మధ్య రష్యా చమురు విషయంలో అమెరికా వెనక్కి తగ్గింది. రష్యా చమురు కొనేందుకు ఇచ్చిన సడలింపును పొడిగించే ప్రసక్తే లేదని రెండ్రోజుల క్రితం ప్రకటించిన అగ్రరాజ్యం తాజాగా యూటర్న్ తీసుకుంది. రష్యా పెట్రోలియం ఉత్పత్తులపై మరో నెల రోజుల పాటు ఆంక్షలను సడలించింది. ఈ మేరకు అమెరికా ఆర్థికశాఖ ప్రకటన విడుదల చేసింది. ఈ నిర్ణయం గ్లోబల్ ఎనర్జీ సరఫరా గొలుసులో ఏర్పడిన ఒత్తిడిని తగ్గించేందుకు తీసుకున్నట్లు అమెరికా అధికారులు తెలిపారు. ఈనెల 17 లేదా అంతకంటే ముందే నౌకల్లో లోడైన చమురును మాత్రమే కొనుగోలు చేయాలని అమెరికా ఆర్థికశాఖ ఉత్తర్వులో పేర్కొంది. వచ్చే నెల 16 వరకు ఆంక్షల సడలింపు ఉంటుందని తెలిపింది. ఈ నెల రోజుల పాటు రష్యా పెట్రోలియం ఉత్పత్తులను ప్రపంచ దేశాలు కొనుగోలు చేయొచ్చని స్పష్టం చేసింది. కానీ అన్ని దేశాలకు ఈ సడలింపు వర్తించదు తెలిపింది. ఇరాన్, ఉత్తర కొరియా, క్యూబాకు చెందిన వ్యక్తులు, సంస్థలు లేదా జాయింట్ వెంచర్లతో ఎలాంటి లావాదేవీలు జరపడానికి ఈ లైసెన్స్ కింద అనుమతి ఉండదని వివరించింది. ట్రంప్ సర్కార్ 180 డిగ్రీల యూటర్న్ ట్రంప్ సర్కార్ తీసుకున్న నిర్ణయంపై డెమొక్రాటిక్ సెనేటర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిని సిగ్గుచేటుగా పేర్కొంటూ, ఇది అమెరికా విదేశాంగ విధానంలో 180 డిగ్రీల యూటర్న్ అని విమర్శించారు. సీనియర్ డెమొక్రాట్ నాయకులు జీన్ షాహీన్, చక్ షూమర్, ఎలిజబెత్ వారెన్ సంయుక్త ప్రకటనలో ట్రంప్ పరిపాలన తీసుకున్న నిర్ణయాన్ని ఖండించారు. రష్యా చమురు విక్రయాలకు సంబంధించిన రష్యా జనరల్ లైసెన్స్ 134 పునరుద్ధరించడం ద్వారా ఆంక్షల ప్రభావం తగ్గించారని ఆరోపించారు. అమెరికా ట్రెజరీ మంత్రి స్కాట్ బెసెంట్ కొన్ని రోజుల క్రితం ఇచ్చిన ప్రకటనలో రష్యా, ఇరాన్ చమురు లావాదేవీలకు సంబంధించిన సాధారణ లైసెన్స్‌ను ఇక పొడిగించబోమని చెప్పారు. అయితే తాజా నిర్ణయం ఆ మాటలకు విరుద్ధంగా ఉందని డెమొక్రాట్లు పేర్కొన్నారు. గ్లోబల్ రాజకీయ ఉద్రిక్తతలు, ముఖ్యంగా ఇరాన్‌తో సంబంధిత పరిస్థితులు రష్యాకు ఆర్థిక లాభం చేకూరుస్తున్నాయని సెనేటర్లు ఆరోపించారు. మార్చిలో రష్యా చమురు ఆదాయం గణనీయంగా పెరిగిందని వారు తెలిపారు. రష్యాపై ఆంక్షలు విధించాలని డిమాండ్ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధాన్ని ప్రస్తావిస్తూ ట్రంప్ నిర్ణయంపై డెమొక్రాటిక్ సెనేటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వారం రష్యా భారీ వైమానిక దాడులు జరిపి 18 మంది మరణానికి కారణమైందని వారు గుర్తు చేశారు. ఇలాంటి సమయంలో ఆంక్షలు సడలించడం రష్యాకు తప్పుడు సంకేతం పంపుతుందని పేర్కొన్నారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను రష్యాపై మరిన్ని కఠిన ఆంక్షలు విధించాలని డెమొక్రాట్లు డిమాండ్ చేశారు. లేకపోతే ఉక్రెయిన్ యుద్ధం కొనసాగి మరిన్ని ప్రాణ నష్టం జరుగుతుందని హెచ్చరించారు. అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో హార్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు భారీగా పెరిగాయి. ఇంధన సరఫరాను పెంచి ధరల పెరుగుదలకు కళ్లెం వేయాలన్న లక్ష్యంతో రష్యా, ఇరాన్ చమురుపై ఉన్న ఆంక్షలను గతనెలలో అమెరికా సడలించింది. ఫలితంగా దాదాపు 140 మిలియన్ బ్యారెల్ల రష్యా చమురు ప్రపంచ ఇంధన మార్కెట్లలో అందుబాటులోకి వచ్చింది. అప్పుడు కూడా సముద్రంలో ఉన్న నౌకల నుంచి మాత్రమే కొనుగోలు చేయాలని తెలిపింది. ఆ తర్వాత కొద్ది రోజులకే ఈ మినహాయింపులు ప్రపంచ దేశాలన్నింటికీ వర్తిస్తాయని వెల్లడించింది.

# మీరు ఉంటున్న అద్దె ఇల్లు కొనాలనుకుంటున్నారా

**ఈ విషయాలు తెలుసుకోండి!**



అద్దె ఇంట్లో ఉంటూ అదే ఇంటిని సొంతం చేసుకోవాలని అనుకోవడం చాలామంది అద్దెదారుల కల. పెరుగుతున్న అద్దెల దృష్ట్యా, తెలిసిన పరిసరాల్లోనే స్థిరపడటం సౌకర్యవంతంగా అనిపించవచ్చు. అయితే, కేవలం ఆ ఇల్లు మీకు బాగా తెలుసు కదా అని గుడ్డిగా కొనుగోలు చేయడం ప్రమాదకరమని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీని గురించి మరిన్ని వివరాల్లోకి వెళ్తే..బెంగుళూరు వంటి మెట్రో నగరాల్లో అద్దెలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో, చాలామంది అద్దెదారులు తాము ఉంటున్న అపార్ట్‌మెంట్‌నే కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఉదాహరణకు, హెచ్‌ఎస్ఆర్ లేఅవుట్‌లో రూ. 23,000 అద్దె చెల్లిస్తున్న సందీప్ అనే వ్యక్తికి తన యజమాని ఆ ఇంటిని రూ. 80 లక్షలకు అమ్ముతానని ఆఫర్ ఇచ్చారు. ఇంటిపై ఉన్న మమకారంతో ఆయన కొనేయాలనుకున్నారు కానీ, లోతుగా విచారిస్తే ఆ ఆస్తిపై కోర్టు కేసులు ఉన్నాయని తేలింది. అందుకే అద్దెదారుల నియమాల (ఽవఖుత్ తీబశ్రీవం) ప్రకారం మీరు అద్దెదారుగా ఉన్నా, కొనుగోలుదారుగా మారేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. **1. అసలైన మార్కెట్ విలువను తెలుసుకోండి**మీరు ఉంటున్న ఇల్లు కదా అని యజమాని చెప్పిన ధరకే కొనేయకండి. ఆ బిల్డింగ్ వయస్సు, ప్రస్తుత పరిస్థితిని బట్టి ధరను నిర్ణయించాలి. స్థానిక బ్రోకర్లను సంప్రదించి, అదే అపార్ట్‌మెంట్‌లో లేదా ఆ ఏరియాలో ఇటీవల జరిగిన రిజిస్ట్రేషన్ల వివరాలు సేకరించండి. కేవలం సౌకర్యం కోసం మార్కెట్ రేటు కంటే ఎక్కువ చెల్లించడం తెలివైన పని కాదు. **2. చట్టపరమైన హక్కులు ఇవే..**ఇంటి మొదటి యజమాని నుండి ప్రస్తుత సెల్లర్ వరకు యాజమాన్య గొలుసు స్పష్టంగా ఉందో లేదో తనిఖీ చేయాలి. సేల్ డీడ్, కన్వేయెన్స్ డీడ్ వంటి పత్రాలను సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో స్వయంగా సరిచూసుకోవాలి. యజమాని ఇచ్చిన కాపీలపైనే ఆధారపడకుండా, సర్టిఫైడ్ కాపీలను స్వయంగా తీసుకోవడం ఉత్తమం. హోమ్ లోన్ తీసుకోవడం వల్ల బ్యాంక్ కూడా తన వంతుగా లీగల్ వెరిఫికేషన్ చేస్తుంది కాబట్టి మీకు అదనపు భద్రత లభిస్తుంది. **3. భవనం వయస్సు , భవిష్యత్తు ఖర్చులు**పాత అపార్ట్‌మెంట్‌లు తక్కువ ధరకు లభించినప్పటికీ, భవిష్యత్తులో మెయింటెనెన్స్ ఖర్చులు భారీగా ఉండవచ్చు. ఆ బిల్డింగ్ స్ట్రక్చరల్ లైఫ్ ఎంత? ఏదైనా రీడెవలప్‌మెంట్ ప్లాన్ ఉందా? అనేది ముందే తెలుసుకోవాలి. సొసైటీ మీటింగ్‌లలో పాల్గొని భవనం పరిస్థితిని ఆరా తీయండి. **4. కేసులు , అప్పులు లేవని నిర్ధారించుకోండి**ఆస్తిపై ఎటువంటి కోర్టు వివాదాలు లేవని నిర్ధారించుకోవడానికి యజమాని పేరు మీద కోర్టు రికార్డులను శోధించాలి. అలాగే, ఆ ఇంటిపై ఏవైనా బ్యాంక్ అప్పులు ఉన్నాయా అనేది ఎన్కంబరెన్స్ సర్టిఫికేట్ ద్వారా తనిఖీ చేయాలి. ఆస్తిపై ఎటువంటి క్లెయిమ్‌లు లేవని సేల్ డీడ్‌లో స్పష్టంగా పేర్కొనాలి. భావోద్వేగంతో కాకుండా వాస్తవాలతో ఆలోచించండిఅద్దె ఇంట్లో ఉండటం వల్ల మీకు ఆ ఇల్లు , పరిసరాలు బాగా తెలుస్తాయి, ఇది ఒక అడ్వాంటేజ్. కానీ ఇదే మీ జాగ్రత్తను తగ్గించకూడదు. అద్దెదారులుగా మీరు పాటించే రూల్స్ వేరు, కొనుగోలుదారుగా మీరు చేసే 'డ్యూ డిలిజెన్స్' వేరు. ధర విషయంలో బేరమాడండి, లీగల్ టైటిల్ క్లియర్ గా ఉంటేనే ముందడుగు వేయండి. బెంగళూరు వంటి నగరాల్లో ఇలాంటి విషయాల్లో జాగ్రత్త వహించడం ముఖ్యం. తద్వారా మీ కష్టార్జితం సురక్షితంగా ఉంటుంది , మీ సొంత ఇంటి కల నిజమైన సుఖాన్ని ఇస్తుంది.

# ముఖేశ్ అంబానీని దాటిన గౌతమ్ అదానీ

**ఆసియాలో అత్యంత ధనవంతుడిగా**

**బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్ల జాబితాలో ఆసియాలో అత్యంత సంపన్నుడిగా గౌతమ్**

**ముకేశ్ అంబానీని దాటి మొదటిస్థానంలో చేరుకున్న గౌతమ్ అదానీ**

**ప్రపంచ కుబేరుల జాబితాలో 19వ స్థానంలో ఉన్న అదానీ**



అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా మరోసారి అవతరించారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీని వెనక్కి నెట్టి మొదటిస్థానంలోకి దూసుకెళ్లారు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, గౌతమ్ అదానీ సంపద 92.6 బిలియన్ డాలర్లు ఉంది. ముకేశ్ అంబానీ సంపద 90.8 బిలియన్ డాలర్లుగా ఉంది. పోర్ట్స్ నుంచి ఎనర్జీ వరకు విస్తరించిన అదానీ గ్రూప్ షేర్లకు మార్కెట్‌లో డిమాండ్ పెరిగింది. దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ ఓడరేవుల నెట్‌వర్క్, పునరుత్పాదక ఇంధనం, విమానాశ్రయాల నిర్వహణలో అదానీ గ్రూప్ దూసుకుపోతోంది. ముఖ్యంగా గ్రీన్ ఎనర్జీ రంగంలో అదానీ భారీ పెట్టుబడులు పెడుతోంది. దీంతో అదానీ గ్రూప్ మార్కెట్ విలువ 200 బిలియన్ డాలర్లు దాటింది. ఇక, అదానీ గ్రూప్ స్టాక్స్ కూడా ఇటీవల భారీగా పెరిగాయి. అలాగే, అదానీ పవర్ 1 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 2 శాతం, అదానీ ఎనర్జీ, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్‌తో పాటు ఇతర కంపెనీల స్టాక్స్ నేటి ట్రేడింగ్‌లో లాభాల్లో కొనసాగుతున్నాయి. స్టాక్ ధరలు, వ్యాపార పనితీరు ఆధారంగా ఈ ర్యాంకుల్లో ఎప్పటికప్పుడు మార్పులు జరుగుతుంటాయి. అటు ప్రపంచ కుబేరుల జాబితాలో గౌతమ్ అదానీ 19వ స్థానంలో ఉన్నారు. ఇక ప్రపంచ స్థాయిలో చూస్తే!ఇదిలా ఉండగా, ప్రపంచ స్థాయిలో చూస్తే, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. ఆయన నికర సంపద సుమారు 656 బిలియన్ డాలర్లుగా ఉంది. అలాగే, గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ సహ వ్యవస్థాపకుడు ల్యారీ పేజ్ 286 బిలియన్ డాలర్లతో రెండో స్థానంలో నిలిచారు. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ 269 బిలియన్ డాలర్లతో మూడో స్థానంలో ఉన్నారు. అయితే, ప్రపంచ టాప్ 50 ధనవంతుల జాబితాలో భారత్ నుంచి ఉన్నవారు అదానీ, అంబానీ ఇద్దరే కావడం విశేషం. 'హిండెన్‌బర్గ్ నివేదికతో అదానీ గ్రూప్‌నకు గట్టి దెబ్బ'గత దశాబ్దానికి పైగా అంబానీ భారతదేశంలో అత్యంత ధనవంతుడిగా కొనసాగారు. 2022లో అదానీ గ్రూప్ షేర్ల పెరుగుదలతో మొదటిసారి ఆయన అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. అయితే, అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్ సంస్థ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదికతో అదానీ గ్రూప్‌నకు భారీ దెబ్బ తగిలింది. దీంతో మార్కెట్ విలువలో 100 బిలియన్ డాలర్లకు పైగా నష్టం వాటిల్లింది. అనంతరం అంబానీ మళ్లీ టాప్ స్థానాన్ని దక్కించుకున్నారు. అలాగే, 2024 మధ్యకాలంలో మౌలిక వసతుల విస్తరణ, ఎనర్జీ రంగంలో పెట్టుబడులు పెరగడం వల్ల ఆయన కంపెనీల షేర్లు మళ్లీ పుంజుకున్నాయి. దీంతో అదానీ మళ్లీ అంబానీని అధిగమించారు. 2025లో కొంతకాలం అంబానీ తిరిగి టాప్‌లోకి వచ్చినా, ఈ నెలలో మళ్లీ అదానీ ముందంజలోకి వచ్చారు. ఆహారం, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు, బిజినెస్ ఇంక్యుబేషన్ వంటి రంగాల్లో, డేటా సెంటర్లు, సిమెంట్, మీడియా, రోడ్లు, రైల్వేలు, రియల్ ఎస్టేట్, ఎఫ్ఎంసీజీ వంటి అనేక రంగాల్లో విస్తరించి ఉంది. ఇక భారత్ నుంచి చూస్తే, షాపూర్ మిస్త్రీ వారి కుటుంబం, సావిత్రి జిందాల్, లక్ష్మీ మిత్తల్, శివ్ నాడార్, , కుమార మంగళం బిర్లా, సునీల్ మిత్తల్ వారి కుటుంబం, రాధాకృష్ణ ధమానీ, అజీమ్ ప్రేమ్‌జీ బిలియనీర్ ఇండెక్స్‌లో కొనసాగుతున్నారు. గతేడాది, 2024-25 ఆర్థిక సంవత్సరంలో గౌతమ్ అదానీ మొత్తం రూ.10.41 కోట్ల వేతనం అందుకున్నారు. 2023-24లో ఆయన తీసుకున్న రూ.9.26 కోట్లతో పోలిస్తే అది 12% ఎక్కువ. అయితే పరిశ్రమ ప్రముఖులతో పాటు సొంత కంపెనీ ఎగ్జిక్యూటివ్‌ల వేతనం కంటే అదానీ తక్కువ అందుకున్నారు. ఇక, అదానీ కుమారుడు కరణ్ అదానీ, అదానీ పోర్ట్స్ నుంచి రూ.7.09 కోట్లు అందుకున్నారు.

# పెన్షనర్లు, ఉద్యోగులకు పెరగనున్న జీతాలు

**క్యాబినెట్ కీలక నిర్ణయాలు ఇవే!**



కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు , పెన్షనర్లకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో డియర్నెస్ అలవెన్స్ పెంపునకు ఆమోదం లభించింది. దీంతో పాటు మరికొన్ని కీలక నిర్ణయాలకు కూడా క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు , పెన్షనర్లు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న డీఏ హైక్ పై ఎట్టకేలకు స్పష్టత వచ్చింది. కేంద్ర క్యాబినెట్ తాజా సమావేశంలో కరువు భత్యం , కరువు ఉపశమనం (ఐ=)లను 2 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ద్రవ్యోల్బణ పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వం ప్రతి ఏటా జనవరి , జూలై నెలల్లో ఈ అలవెన్స్‌లను సవరిస్తూ ఉంటుంది. లేబర్ బ్యూరో విడుదల చేసే కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఆధారంగా ఈ పెంపును లెక్కిస్తారు. ఆలస్యమైనా అందిన ఊరటసాధారణంగా సెప్టెంబర్ ఆఖరులో లేదా అక్టోబర్ ప్రారంభంలో ప్రకటించాల్సిన ఈ పెంపు, ఈసారి కొంత ఆలస్యమైంది. దీంతో సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ కాన్ఫెడరేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పుడు ప్రభుత్వం అధికారికంగా 2 శాతం పెంపును ప్రకటించడంతో, ఉద్యోగుల జీతాలు , పెన్షనర్ల నెలవారీ పెన్షన్లలో పెరుగుదల కనిపించనుంది. ఏరియర్స్ కూడా త్వరలోనే జమ అయ్యే అవకాశం ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని వ్యాఖ్యలుక్యాబినెట్ సమావేశం సందర్భంగా ప్రధాని మోదీ ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇవ్వని పార్టీలు భవిష్యత్తులో రాజకీయ మూల్యాన్ని చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ప్రతిపక్షాల తీరు మహిళల పట్ల వారికున్న ప్రతికూల ధోరణిని ప్రతిబింబిస్తోందని, ఈ విషయాన్ని గ్రామగ్రామానికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. బిల్లును వ్యతిరేకించడం ద్వారా వారు దేశ మహిళలను ఓడించారని ప్రధాని మండిపడ్డారు. మరికొన్ని కీలక నిర్ణయాలుకేవలం డీఏ హైక్ మాత్రమే కాకుండా, దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి కూడా క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుందిసావరిన్ మ్యారిటైమ్ ఫండ్: భారతీయ నౌకలకు తక్కువ ధరకు ఇన్సూరెన్స్ కవరేజీని అందించే లక్ష్యంతో రూ. 13,000 కోట్లతో ఈ కొత్త నిధిని ఏర్పాటు చేశారు. పీఎం గ్రామ్ సడక్ యోజన : గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు ఈ పథకాన్ని 2028 వరకు పొడిగించారు. ఇందుకోసం అదనంగా రూ. 3,000 కోట్లు కేటాయించారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం నుండి రక్షణప్రస్తుత ధరల పెరుగుదల నేపథ్యంలో కేంద్రం ప్రకటించిన ఈ 2 శాతం డీఏ హైక్ ఉద్యోగులకు కొంత ఊరటనిస్తుంది. జీతంలో పెరుగుదల అనేది ఎప్పుడూ సానుకూల అంశమే అయినప్పటికీ, మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఈ పెంపు సరిపోతుందా లేదా అనేది చర్చనీయాంశం. అయినప్పటికీ, పీఎం గ్రామ్ సడక్ యోజన పొడిగింపు , మ్యారిటైమ్ ఫండ్ ఏర్పాటు వంటి నిర్ణయాలు దేశ దీర్ఘకాలిక అభివృద్ధికి దోహదపడతాయని చెప్పవచ్చు.

# "హోమ్ లోన్" ఎక్కువగా రావాలంటే



**ఈ "సీక్రెట్స్" తెలుసుకోవాల్సిందే!**

**ఎక్కువ మొత్తంలో "హోమ్ లోన్" కావాలా**

**ఈ టిప్స్‌తో మీ పని ఈజీ అవుతుందంటున్న నిపుణులు!**

ఇటీవల కాలంలో చాలా మందిలో సొంతింటి ఆలోచన పెరిగింది. ఈ కలను సాకారం చేసుకునేందుకు ఎంతో శ్రమిస్తుంటారు. అయితే, ఇంటి పనిలోకి దిగాక ఖర్చు అంచనా వేసిన దానికంటే ఎక్కువగా అవుతుంటుంది. అప్పుడు చాలా మందికి ముందుగా గుర్తొచ్చేవి "హోమ్ లోన్స్". ఇందుకు తగ్గట్టే బ్యాంకులు, హోమ్ లోన్ కంపెనీలు రుణాలు ఇస్తుంటాయి. అయితే, మీరు తీసుకునే హోమ్ లోన్ అవసరమైనంత రావాలంటే ఏం చేయాలి? ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే లోన్ మొత్తం పెరుగుతుందో ఈ స్టోరీలో తెలుసుకుందాం. కొత్తగా ఇల్లు కట్టుకోవాలనే ఆలోచనలో ఉన్నవారు కొన్ని టిప్స్‌తో కావాల్సినంత హోమ్ లోన్ పొందవచ్చంటున్నారు ఆర్థిక నిపుణులు. అలాంటి వాటిల్లో కొన్నింటిని ఇప్పుడు చూద్దాం. క్రెడిట్ స్కోర్ 750+ ఉంటే :ప్రస్తుతం మీరు ఎలాంటి లోన్స్ తీసుకోవాలన్నా క్రెడిట్ స్కోర్ అనేది కీలకంగా మారింది. ముఖ్యంగా లోన్ల విషయంలో బ్యాంకులు లేదా హోమ్ లోన్ సంస్థలు ముందుగా క్రెడిట్ స్కోర్ చూస్తాయి. దీనితో మీ క్రెడిట్ హిస్టరీ, మీ ఆర్థిక అలవాట్లను పరిశీలిస్తాయి. అప్పుడు మీ క్రెడిట్ స్కోర్ 750+ లేదా అంతకంటే ఎక్కువ ఉంటే మీకు కావాల్సినంత హోమ్ లోన్ ఈజీగా వస్తుందంటున్నారు నిపుణులు. అలాగే, వడ్డీ రేటు కూడా తగ్గే ఛాన్స్ ఉంటుంది. మీ క్రెడిట్ స్కోర్ 800 దాటితే వడ్డీలో 0.5 శాతం వరకు తగ్గింపు కూడా లభిస్తుందని చెబుతున్నారు. ఇప్పటికే ఉన్న రుణాలకు సంబంధించిన ఈఎంఐలు, క్రెడిట్ కార్డు బిల్లులు సకాలంలో చెల్లించడం ద్వారా మంచి క్రెడిట్ స్కోర్ సాధించవచ్చంటున్నారు. **జాయింట్ లోన్ :**మీ కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదిస్తుంటే జాయింట్ లోన్ తీసుకోవచ్చు. దీని వల్ల ఎక్కువ మొత్తంలో లోన్ దక్కుతుంది. ఈ లోన్ మీ జీవిత భాగస్వామి, తల్లిదండ్రులు ఎవరితోనైనా కలిసి తీసుకోవచ్చు. ఇలా జాయింట్ లోన్ తీసుకోవడం వల్ల హోమ్ లోన్ త్వరగా రావడమే కాదు ఈఎంఐ భారం కూడా తగ్గుతుందంటున్నారు నిపుణులు. అలాగే, ఇద్దరికి ఆదాయపు పన్ను మినహాయింపు కూడా లభిస్తుందని చెబుతున్నారు. **ఎక్కువ వ్యవధి ఉండేలా :**మీకు పెద్ద మొత్తంలో లోన్ కావాల్సినప్పుడు తిరిగి చెల్లించే వ్యవధిని కూడా వీలైనంత ఎక్కువకాలం ఉండేలా చూసుకోవాలంటున్నారు. దీని వల్ల ఈఎంఐ భారం తగ్గి లోన్ మొత్తం పెరుగుతుందని సూచిస్తున్నారు. అయితే, ఇలాంటి టైమ్‌లో వడ్డీ మాత్రం కాస్త అధికంగానే ఉంటుందని గుర్తుంచుకోవాలి. **తక్కువ :**హోమ్ లోన్ ఎక్కువ మొత్తంలో రావాలంటే మీకు ఉన్న ఇతర అప్పులను క్లియర్ చేసుకోవడం బెటర్. ఇప్పటికే ఉన్న ఈఎంఐలు కొత్త లోన్‌కు అడ్డంకిగా మారే అవకాశం ఉంటుంది. ఇంకా క్లియర్‌గా చెప్పాలంటే ఆదాయంలో 40 శాతానికి మించి జువీ×లు లేకుండా చూసుకోవాలి. మరీ తప్పనిసరి అయితే 50 శాతం వరకు ఈఎంఐలు ఉండొచ్చు. **ఇతర ఆదాయ మార్గాలు :**మీకు జీతంతోపాటు ఇతర ఆదాయ మార్గాలు ఉంటే వాటిని కూడా బ్యాంకుకు తెలియజేయాలి. అంటే ఉదాహరణకు ఇంటి రెంట్లు, బిజినెస్, వ్యవసాయం, వడ్డీలు ఇలా అన్ని రకాల ఆదాయ మార్గాలను లోన్ అప్లికేషన్‌లో పేర్కొనాలి. ఇవి కూడా మీరు లోన్ మొత్తం పెంచుకునేందుకు చాలా బాగా ఉపయోగపడతాయంటున్నారు ఆర్థిక నిపుణులు. చివరగా.. హోమ్ లోన్ అనేది సుదీర్ఘకాలం కొనసాగుతుంది. ఇది రుణగ్రహీత ఆర్థిక భవిష్యత్తును, ఆదాయాన్ని ప్రభావితం చేస్తుంది. కాబట్టి, హోమ్ లోన్ తీసుకునేవారు ఒకటికి రెండు సార్లు ఆలోచించి అవసరమైనంత మేరకే లోన్ తీసుకోవడం బెటర్ అంటున్నారు. అలాగే, పత్రాల విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలి. బ్యాంకులు లోన్ మంజూరు కోసం అనేక పత్రాలపై సంతకం తీసుకుంటాయి. అందుకే, సంతకం చేసే ముందు అన్ని పత్రాలను వివరంగా చదవాలి. నియమ నిబంధనలలో ఉన్న చిన్న పాయింటు కూడా భవిష్యత్తులో మీకు ఇబ్బంది కలిగించవచ్చనే విషయాన్ని గుర్తుంచుకోవాలంటున్నారు నిపుణులు.

# వైసీ స్టార్టప్ స్కూల్: లోకల్ ఫౌండర్లకు సరికొత్త ఊతం



ఈ రోజంతా వర్క్‌షాప్‌లు, నెట్‌వర్కింగ్ సెషన్లతో బిజీగా సాగనుంది. ప్రొడక్ట్-మార్కెట్ ఫిట్, హైరింగ్ స్ట్రాటజీల గురించి నిపుణులు లోతుగా వివరిస్తున్నారు. చాలామంది ఇక్కడ తమకు తోడుగా ఉండే కో-ఫౌండర్ల కోసం లేదా తొలి ఇంజనీరింగ్ టీమ్ కోసం వెతుకుతున్నారు. ఈ వాతావరణం భవిష్యత్తులో భారత్ నుంచి మరిన్ని యూనికార్న్ కంపెనీలు పుట్టుకురావడానికి పునాది వేస్తోంది. స్టార్టప్ ప్రయాణానికి కావాల్సిన అన్ని మెళకువలను ఈ ఈవెంట్ అందిస్తోంది. హైదరాబాద్, నోయిడా వంటి ప్రాంతీయ టెక్ హబ్‌లలో కూడా దీనిపై విపరీతమైన ఆసక్తి కనిపిస్తోంది. స్థానిక భాషల్లో అందుబాటులో ఉన్న గైడ్‌లు వివిధ ప్రాంతాల ఫౌండర్లకు ఈ గ్లోబల్ రిసోర్సెస్‌ను అర్థం చేసుకోవడంలో సాయపడుతున్నాయి. చాలామంది కార్పొరేట్ ఉద్యోగులు తమ ఉద్యోగాలకు స్వస్తి చెప్పి, సొంతంగా స్టార్టప్ ప్రారంభించేందుకు ఈ వేదికను ఉపయోగించుకుంటున్నారు. భారతీయ యువత ఆలోచనా విధానంలో వస్తున్న మార్పుకు ఇది నిదర్శనం. సెషన్లు జరుగుతుండగానే సోషల్ మీడియాలో లైవ్ అప్‌డేట్స్, రీల్స్ ట్రెండ్ అవుతున్నాయి. ఇది కేవలం ఒక ఈవెంట్ మాత్రమే కాదు, భారత భవిష్యత్తు కోసం సాగుతున్న ఒక ఉద్యమం. ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరూ తమ బిజినెస్ ఐడియాలను ఎలా ముందుకు తీసుకెళ్లాలో ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌తో వెనుతిరుగుతారు. ఇక్కడ నేర్చుకున్న పాఠాలు రాబోయే దశాబ్ద కాలంలో దేశ ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తాయి. బెంగళూరు మరోసారి దేశపు అసలైన స్టార్టప్ రాజధాని అని నిరూపించుకుంది.

## రవిబాబు 'రేజర్' ట్రైలర్ విడుదల..

### మే 8న థియేటర్లలోకి రానున్న యాక్షన్ థ్రిల్లర్!



టాలీవుడ్ విలక్షణ నటుడు, దర్శకుడు రవిబాబు స్వీయ దర్శకత్వంలో ప్రధాన పాత్ర పోషిస్తూ రూపొందించిన చిత్రం 'రేజర్' ఈ సినిమా మే 8న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. క్రైమ్ మరియు యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా ట్రైలర్‌ను చూస్తుంటే.. ఈ చిత్ర కథాంశం ఒక చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు ఓ వ్యక్తి శక్తివంతమైన రాజకీయ మరియు నేర వ్యవస్థతో చేసే పోరాటం చుట్టూ తిరుగుతుంది. తాజాగా విడుదలైన ట్రైలర్‌లో రవిబాబు అత్యంత భయంకరంగా, రా అండ్ రస్టిక్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై అంచనాలను పెంచేశారు. 'జీబర్‌అషెవ షఅశ్రీశ్రీ ఎవ ఎతీఞశ్రీ' అనే ట్యాగ్‌లైన్‌కు తగ్గట్టుగా ట్రైలర్‌లోని యాక్షన్ సన్నివేశాలు చాలా ఉద్వేగభరితంగా మరియు హింసాత్మకంగా ఉండబోతున్నాయని స్పష్టమవుతోంది. గతంలో 'అవును', 'నచ్చావులే' వంటి వైవిధ్యమైన చిత్రాలను అందించిన రవిబాబు, ఈసారి కూడా ఒక సరికొత్త ప్రయోగానికి సిద్ధమయ్యారు. మరోవైపు ఈ చిత్రం విడుదల తేదీకి ఒక ప్రత్యేకత ఉంది. మే 8వ తేదీ రవిబాబు తండ్రి, దివంగత ప్రముఖ నటుడు చలపతిరావు గారి జయంతి కావడంతో, ఆయన జ్ఞాపకార్థం అదే రోజున సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్ణయించారు. ఈ చిత్రాన్ని సురేష్ బాబు సమర్పణలో ఫ్లయింగ్ ఫ్రాగ్స్ మరియు సురేష్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మించాయి. రవిబాబు దర్శకత్వం వహించడమే కాకుండా కథను కూడా ఆయనే అందించారు. ఈ చిత్రానికి ఎస్.ఎస్. రాజేష్ సంగీతం అందించగా, చరణ్ మాధవనేని ఛాయాగ్రాహకుడిగా, సతీష్ పొలోజు యాక్షన్ కొరియోగ్రఫర్‌గా వ్యవహరించారు. వేసవి కానుకగా విడుదలవుతున్న ఈ 'రేజర్' బాక్సాఫీస్ వద్ద ఏ మేరకు ప్రభావం చూపుతుందో చూడాలి.

## హిట్ దర్శకుడితో విజయ్ దేవరకొండ కొత్త సినిమా ప్రకటన




టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ మరో సినిమాను తాజాగా ప్రకటించారు. ప్రస్తుతం రణబాలి, రౌడీ జనార్ధన ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్న ఆయన మరో సినిమా ప్రకటించి జోరు పెంచాడు. 'హాయ్ నాన్న' ఫేం శౌర్యువ్ దర్శకత్వంలో సినిమా చేస్తున్నట్లు విజయ్ దేవరకొండ తాజాగా ప్రకటిస్తూ తన టీమ్‌తో ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. రష్మిక మందన్నతో పెళ్లి తర్వాత దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ తెరకెక్కిస్తున్న 'రణబాలి' షూటింగ్‌లో విజయ్ దేవరకొండి బిజీ అయిపోయాడు. మరోవైపు రెండోది రవికిరణ్ కోలా దర్శకత్వంలో 'రౌడీ జనార్ధన' కోసం పనిచేస్తున్నాడు. ఇప్పుడు శౌర్యువ్ దర్శకత్వంలో మరో సినిమా ప్రకటించి ఆశ్చర్యపరిచాడు. ఈ మూవీకి సంగీత దర్శకుడిగా హషీమ్ అబ్దుల్ వాహబ్ పనిచేయనున్నారు. ఆయన గతంలో ఖుషి, హాయ్ నాన్న, 8వసంతాలు, ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాలకు సంగీతం అందించిన విషయం తెలసిందే. ఈ మూవీని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మించనుంది. నానితో 'హాయ్ నాన్న' వంటి లవ్‌స్టోరీతో భారీ హిట్ కొట్టిన దర్శకుడు శౌర్యువ్- వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్.. ఇప్పుడు విజయ్‌తో పాన్ ఇండియా ప్రాజెక్ట్ చేయనున్నారు. 'హాయ్ నాన్న' తర్వాత ఎన్టీఆర్ కోసం శౌర్యవ్ ఒక కథ రాసుకున్నాడని ప్రచారం జరిగింది. హీరోగా జూనియర్ ఎన్టీఆర్ అనుకున్నారట. కానీ, తారక్‌కు ఉన్న కమిట్‌మెంట్స్ వల్ల కుదరకపోవడంతో అదే స్టోరీని విజయ్‌కి చెబితే నచ్చడంతో గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడని ప్రచారంలో ఉంది.

## తిరువీర్ ఖాతాలో మరో హిట్ పడినట్టేనా?



ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని నటుడిగా తనకంటూ తెలుగు సినీ పరిశ్రమలో మంచి గుర్తింపును సంపాదించుకున్న వారిలో తిరువీర్ ఒకరు. తాజాగా ఆయన హీరోగా నటించిన చిత్రం పాపం ప్రతాప్. ఈ సినిమాలో పాయల్ రాధాకృష్ణ హీరోయిన్‌గా నటించగా, అజయ్ ఘోష్ కీలక పాత్రలో కనిపించారు. ఎస్.పి. దుర్గా నగేష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మిత్రవింద మూవీస్ బ్యానర్‌పై నిర్మించారు. కె.ఎమ్. రాధాకృష్ణన్ ఈ సినిమాకు సంగీతం అందించారు. ఈ మూవీ ఈరోజు భారీ స్థాయిలో థియేటర్లలో విడుదలైంది. ఈ సినిమాపై తిరువీర్ భారీ అంచనాలు పెట్టుకున్నారు. మరి ఆయన అంచనాలను ఈ చిత్రం అందుకుందా? ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంది? ఇప్పుడు తెలుసుకుందాం. ఈ చిత్రంలో ప్రతాప్ (తిరువీర్) ఆర్థికంగా మంచి స్థితిలో ఉన్న వ్యక్తిగా కనిపిస్తాడు. తన తండ్రి (అజయ్ ఘోష్)కు ఇష్టం లేకపోయినా, తాను ప్రేమించిన అమ్మాయి బుజ్జమ్మ (పాయల్ రాధాకృష్ణ)ను పెళ్లి చేసుకుంటాడు. పెళ్లి తర్వాత కొంతకాలం పాటు వీరి వైవాహిక జీవితం సాఫీగా సాగుతుంది. అయితే ఒక సమయంలో ప్రతాప్ నిద్రలో ఒక వింత ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నాడని బుజ్జమ్మకు తెలుస్తుంది. ఆ సమస్య కారణంగా ఆమె అతన్ని వదిలి వెళ్లిపోతుంది. అంతగా ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్య వదిలి వెళ్లిపోయేంత తీవ్రమైన ఆరోగ్య సమస్య ఏమిటి? ప్రేమ వివాహం చేసుకున్నందుకు ముందే అసంతృప్తిగా ఉన్న ప్రతాప్ తండ్రి ఆ తర్వాత ఎలా స్పందించాడు? అనే ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవాలంటే ఈ సినిమా చూడాల్సిందే. ఈ సినిమాలో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన నటులు ఇద్దరు తిరువీర్ మరియు అజయ్ ఘోష్. వీరిద్దరూ ఒకరితో ఒకరు పోటీపడి నటించినట్లు అనిపిస్తుంది. కథను ముందుకు నడిపించడంలో ఈ ఇద్దరూ రెండు పిల్లర్లలా నిలిచారు. బుజ్జమ్మ పాత్రలో నటించిన పాయల్ రాధాకృష్ణ కూడా తన పాత్ర పరిధిలో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ముఖ్యంగా కుటుంబ భావోద్వేగ సన్నివేశాల్లో ఆమె నటన సహజంగా అనిపిస్తుంది. సినిమా మొత్తం పెద్ద పెద్ద సస్పెన్స్ ట్విస్టులు లేకపోయినా, సరదాగా సాగిపోయే కథనంతో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే ప్రయత్నం చేసింది. కథనం సింపుల్‌గా ఉండటం వల్ల ప్రేక్షకులకు బోర్ అనిపించకుండా సాఫీగా ముందుకు సాగుతుంది. మొత్తంగా చూసుకుంటే, ఈ చిత్రం భారీ ట్విస్టులు ఆశించే ప్రేక్షకులకు కాకుండా, సరదాగా కుటుంబంతో కలిసి వీకెండ్‌లో చూసే లైట్ ఎంటర్‌టైనర్‌గా అనిపిస్తుంది.

## విడాకులపై ఎలాంటి పశ్చాత్తాపం లేదు



అల్లు అర్జున్ 'దేశముదురు' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన హన్సిక.. అనతికాలంలోనే హీరోయిన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్‌లో కూడా పలు సినిమాలు, షోస్ చేస్తూ బిజీ లైఫ్ లీడ్ చేస్తుంది. ఇక ఇటీవల ఈ బ్యూటీ తన భర్త సొహెల్ కతురియాతో విడాకులు తీసుకున్నట్లు ప్రకటించి వార్తల్లో నిలిచింది. అయితే.. తాజా ఇంటర్వ్యూలో తన విడాకులపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. 'విడాకుల విషయంపై నేను ఎప్పుడూ స్పష్టత ఇవ్వలేదు. ఇవ్వాలని కూడా అనుకోవడం లేదు. డివోర్స్ అనేవి పూర్తిగా మా వ్యక్తిగతం. వాటికి సంబంధించిన కారణాలు మా మధ్యే ఉండాలి. అయితే.. విడాకులు తీసుకోవడంపై నాకు ఎలాంటి పశ్చాత్తాపం లేదు. మనం తప్పు ట్రైన్ ఎక్కామని తెలిసినప్పుడు అది దిగిపోవడమే మంచిది. ప్రస్తుతం నేను మానసికంగా బాగానే ఉన్నాను. నా వ్యక్తిగత జీవితంపై ప్రజల అభిప్రాయాల కంటే నాకు నా ఆరోగ్యం, శ్రేయస్సు చాలా ముఖ్యం. ప్రజలకు కావాల్సింది హెడ్ లైన్స్, క్లిక్ బైట్స్ అవి వచ్చాయి. నా కష్టసమయంలో నా ఫ్యామిలీ నాకు ఎంతో అండగా నిలిచింది. విడాకుల తర్వాత కొంచెం ఫ్రెష్ అవ్వడానికి జపాన్ వెళ్లొచ్చాను' అని చెప్పుకొచ్చింది హన్సిక.



## ఓటీటీలోకి బ్యాండ్ మేళం మూవీ

'కోర్ట్' సినిమాతో వెండితెరపై మ్యాజిక్ క్రియేట్ చేసిన క్రేజీ జంట హర్ష రోషన్, శ్రీదేవి కలయికలో వచ్చిన చిత్రం 'బ్యాండ్ మేళం'. సతీష్ జవ్వాజి దర్శకత్వం వహించిన ఈ సినిమాను ప్రముఖ రచయిత కోన వెంకట్ నిర్మించారు. ఈ మూవీ ప్రమోషనల్ కంటెంట్‌తోనే సూపర్ బజ్ క్రియేట్ చేసుకుంది. ఇక భారీ అంచనాల మధ్య మార్చి 26న థియేటర్స్‌లోకి వచ్చి.. పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. ఇప్పుడు ఓటీటీ ఆడియన్స్‌ను అలరించేందుకు సిద్ధం అవుతున్నది. బ్యాండ్ మేళం డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ జీ 5 సొంతం చేసుకోగా.. 'మీరు మెచ్చిన జంట మరోసారి దరువేయబోతోంది.. మీరు సిద్ధమా?' అనే క్యాప్షన్ ఇచ్చి ఈనెల 24 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.